నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం 22, జనవరి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం



## ప్రజా సమస్యలు,అవినీతిని వెలికి తీయటంలో 'సూర్య' సూపర్బ్

- సూర్య కథనాలు ఆలోచింప చేస్తాయి
- సూర్య దినపత్రిక 2024 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎం.ఎల్.ఏ డా.మట్టా దంపతులు.



4 లో..

## ఇల్లందులో బిఆర్ఎస్ పార్టీ మనుగడ

# ప్రశ్నార్థకమేనా...??

- హరిప్రియ ఓటమితో చెల్లా చేదురైన కార్యకర్తలు
- కనీసం పార్టీ కార్యాలయం లేక రోడ్ల వెంట తిరుగుతున్న కార్యకర్తలు
- పథకాలు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో దుమ్మెత్తి పోస్తున్న లబ్ధిదారులు
- కార్యకర్తలకు మనోధైర్యం కల్పించకంలో నాయకులు విఫలం

2 లో..

ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) - ఇల్లందు నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ రథసారథి ఎవరన్నది తెలియకపోవడంతో కార్యకర్తలు అయోమయ స్థితిలో ఉన్నారు. దీంతో చుట్టుకొకరు, పుట్టకొకరై చెల్లా చెదురై పోతున్నారు .

## విద్యుత్ హైటెన్షన్ లైన్ కింద అక్రమ నిర్మాణాలు

-ఆక్రమిత భూమి అంటు ప్రచారం
-విద్యుత్ తీగల కింద స్థలాన్ని అమ్మింది ఎవరు???
-అక్రమ నిర్మాణానికి ఇంటి నంబర్ ల కేటాయించింది ఎవరు ??

2 లో..



## సమాజంలో పాత్రికేయుల

# పాత్ర కీలకం..

-ప్రజా ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవంలో వక్తలు..



2 లో..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - నేటి సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకం అని ఆదివారం జరిగిన ప్రజా ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన వక్తలు అన్నారు.

## సర్పంచ్,ఉపసర్పంచ్ కి

# చెక్ పవర్ రద్దు



2 లో..

- రూ 1కోటి 26 లక్షల నిధులు దుర్వినియోగం
-రూ 5 లక్షల 49వేల 750 లుగాదర్యాప్తు
-సంవత్సరాలు గడవడంతో కోట్ల రూపాయిల అవినీతిని లక్షలలో

# ఇల్లందులో బిఆర్ఎస్ పార్టీ మనుగడ ప్రశ్నార్థకమేనా...??

ఎన్నికలలో ఎంతో ఉత్సాహంగా పనిచేసినచేసిన పనిచేసిన కార్యకర్తలు ఒక్కసారిగా నీరసించిపోయారు. సార్వత్రిక ఎన్నికల్లో ఊహించని పరిణామాలు ఎదురు కావడంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. కనీసం ఓటమికి కారణం ఏమిటన్న విశ్లేషణ జరుగుతామన్న మాట్లాడడానికి వారికి నీడ లేకుండా పోయింది. పార్టీ కార్యాలయం విషయంలో స్థానిక నాయకులు సైతం ఏమి పట్టించుకోక పోవడంతో సామాన్య కార్యకర్తలు విస్మయానికి గురి అవుతున్నారు. ఇప్పుటి వరకు అన్ని తానై నడిపించిన హరిప్రియ భర్త హార్సింగ్ నాయక్ కనీసం ఇ టువైపు వైపు కన్నెత్తి కూడా చూడడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకవేళ పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే పార్టీ క్యాడర్ ఒక్కొక్కరుగా ఇతర పార్టీలోనికి వెళ్ళవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

– జీరో స్థాయికి చేరిన టీబీజీకేఎస్

నిన్న, మొన్నటి వరకు నిండుకుండలా కార్యకలాపాలను కొనసాగించిన తెలంగాణ రాష్ట్ర సమితి ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఘోర పరాజయానికి కావడంతో ప్రభావం పార్టీ అనుబంధ సంస్థ అయిన తెలంగాణ కార్మిక సంఘం పై పడింది. ఇటీవల జరిగిన యూనియన్ ఎన్నికల్లో జీరో స్థాయికి చేరింది. ఈ హఠాత్ పరిణామాన్ని విన్న రాజకీయ పరిశీలకులు సైతం ఇదేమి దుర్గతి అని ముక్కుపై వేలు వేసుకుంటున్నారు. ఎన్నికల షెడ్యూల్ అనంతరం సింగరేణి కార్మిక సంఘం ఎన్నికలలో పోటీ చేయడం లేదన్న సంకేతాన్ని ఆ సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇవ్వడంతో కార్మికుల్లో ఆశలు సన్నగిల్లిపోయాయి. ఆ మరుసటి రోజునే యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సైతం రాజీనామాకు సిద్ధం కావడం కార్మిక లోకంలో చర్చనీయమైంది. ఇదే సమయంలో ఎన్నికల్లో యూనియన్ గెలవదన్న ఆలోచనతో కార్మికులు ఒక్కసారిగా ఐ ఎన్ టి యు సి లో చేరారు. చిట్టచివరికి ఏరియాలో ఒక్కరిద్దరే మిగిలిపోయే స్థాయికి చేరింది. అయితే తొలుత ఎన్నికల షెడ్యూల్ వెలువడిన సమయంలో సింగరేణి లోని అన్ని ఏరియాలలో టీబీజీకేఎస్ నేతలు నామినేషన్లు కూడా దాఖలు చేశారు. అనంతరం ఆ సంఘం గౌరవ అధ్యక్షురాలు కవిత ప్రకటనలతో వెంటనే వలసలు ప్రారంభమయ్యాయి. దీంతో ఇల్లందు ఏరియాకు జరిగిన ఎన్నికల్లో యూనియన్ కు ఒకే వొక ఓటు రావడం టీఆర్ఎస్ శ్రేణులను కలవరపరిచింది.

– కార్మిక ఎన్నికల్లో ఎమ్మెల్యే హరిప్రియ ఏమైంది అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గంలో ఘోర పరాజయాన్ని చవిచూసిన నెల రోజుల్లోనే సింగరేణి కార్మిక ఎన్నికలు వచ్చాయి. నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఎన్నికలను ఏమాత్రం పట్టించుకోలేదని కార్యకర్తలు ఆరోపించారు. కాగా పార్టీ అధిష్టానం ఓడిపోయిన ఎమ్మెల్యేలకే నియోజకవర్గ బాధ్యతలు అప్పగించింది. పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని 5 మండలాల్లో సమీక్ష సమావేశాలు నిర్వహించి ఓటమికి గల కారణాలను అధిష్టాన వర్గానికి తెలియజేయాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో మాట్లాడిన ఏకైక మహిళ ఎమ్మెల్యేగా హరిప్రియ హార్సింగ్ నాయక్‌కు పేరునప్పటికీ భర్త వ్యక్తిగత పోకడలు, అనాలోచిత నిర్ణయాల మూలంగా ఓటమిని చెవి చూడవలసి వచ్చిందని, అంతే కాకుండా రాష్ట్రంలో వీచిన కాంగ్రెస్ గాలి కూడా కొంత వరకు కారణమై ఉంటదని భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇల్లందు నియోజకవర్గంలో పార్టీ పునర్వైభవాన్ని చాటాలంటే సరైన నాయకుడు రావాలని కార్యకర్తలు కోరుతున్నారు.

# ప్రజా సమస్యలు,అవినీతిని వెలికి తీయటంలో 'సూర్య' సూపర్బ్

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

ప్రజా సమస్యలు అవినీతిని వెలికి తీయడంలో సూర్య పత్రిక మొదటి స్థానంలో ఉందని ప్రశంసించారు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ విజయకుమార్ దంపతులు. ఆదివారం పట్టణంలోని ఎం.ఎల్.ఎ క్యాంపు కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య 2024 నూతన క్యాలెండర్ ను సూర్య పత్రిక సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ నిమ్మగడ్డ శ్రీకాంత్ ఆద్వర్యంలో ఎం.ఎల్.ఎ దంపతులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సూర్య పత్రికలో వచ్చే కథనాలు ఆలోచింప చేసేవిగా, ఆచరించే విధంగా ఉంటాయని, ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను వెలికితీస్తూ, ప్రజల పక్షాన నిలబడటమే కాకుండా సమస్యల పరిష్కారానికి సూర్య పత్రిక ప్రధాన్యతనిస్తుందన్నారు. అవినీతి అధికారులకు సింహ స్వప్నంలా మారి వారి బడతం పట్టే పత్రిక సూర్య పత్రిక అని కొనియాడారు. రానున్న రోజుల్లో మరిన్ని మంచి కథనాలు అందిస్తూ పత్రికా రంగంలో ముందుకు దూసుకుపోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కమల్ పాషా, సాయి శ్రీను, విరివాడ అజయ్, దిలీప్ ,ఇమ్రాన్, శివ,విలేకరులు అరికే కిరణ్ కుమార్,వినుకొండ శ్రీనివాసరావు,బుడేన్,మల్లీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ హైటెన్షన్ లైన్ కింద అక్రమ నిర్మాణాలు



చుంచుపల్లి,సూర్య,(మేజర్ న్యూస్) – ఏజెన్సీ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తనకున్న పరిచయాలను, పలుకుబడిని ఉపయోగించి ఏకంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా హైటెన్షన్ విద్యుత్ లైన్ల కింద భారీ నిర్మాణాన్ని చేపట్టాడు. డబ్బులకు అమ్ముడు పోయిన అధికారులు అసలు నిర్మాణం పూర్తికాక ముందే ఇంటి నంబర్ కేటాయించారు. ఇంకేముంది ఇంటి నంబర్ కేటాయింపును బూచిగా చూపిస్తూ భారీ నిర్మాణం చేపట్టి ఇదేంటని ప్రశ్నించిన వారిని పలు ప్రలోభాలకు గురి చేస్తు తన పని తాను కొనసాగిస్తూ వచ్చాడు. హై టెన్షన్ విద్యుత్ ప్రసారం జరిగే చోట నివాస సముదాయాలు, నిర్మాణాలు చేపట్టకూడదన్న నిబంధనలు ఉన్నప్పటికీ ఆ విషయాన్నీ పట్టించుకోకుండా ఆ నిర్మాణానికి స్థానిక సర్పంచ్, కార్యదర్శి అండగా నిలబడటం చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అయితే ఈ నిర్మాణాన్ని అడ్డుకోకుండా ఉండేలా భారీ స్థాయిలో డబ్బులు చేతులు మారినట్టు ప్రచారం జరుగుతుంది. ఇదంతా ఒక ఎత్తైతే అసలు ఆ స్థలాన్ని ఎవరు ఎవరికి అమ్మారో తెలియాల్సి ఉంది. నిబంధనల ప్రకారం హైటెన్షన్ విద్యుత్ లైన్లు వెళ్లిన చోట కానీ, చుట్టుపక్కల ప్రాంతాల్లో కానీ భూ అమ్మకాలు కొనుగోళ్లు నిషేధం అన్న విషయం అధికారులకు తెలిసి కూడ పట్టించుకోకపోవడం గమనార్హం. ప్రభుత్వ నిబంధనలు పరిగణలోకి తీసుకోని అక్కడ జరుగుతున్న నిర్మాణంపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# క్వారీ గోత్తుల్లో పడి ఇద్దరు చిన్నారులు మృతి

**-మిన్నంటిని కుటుంబ సభ్యుల రోదనలు**

**– పరామర్శించిన ఎం.ఎల్.ఏ డా.మట్టా దంపతులు,సంఘటనపై దర్యాప్తు చేస్తానని హమీ**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**



బాతు పిల్లతో ఆడుకుంటూ వెళ్ళిన ఇద్దరు చిన్నారులు క్వారీ గోత్తుల్లో పడి మృతి చెందిన సంఘటన ఆదివారం మండల పరిదిలోని కాకర్లపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో చేటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కాకర్లపల్లి పంచాయతీలోని శివాలయం వీధికి చెందిన రాడ్ బెండింగ్ మేస్త్రి కోలా శ్రీను కొడుకు సిద్దు (11), అదే కాలనీలోని ఆటో డ్రైవర్ విశ్రం హరీష్ కుమారుడు వికాస్(7) ఆదివారం సాయంత్రం ఇంట్లోని బాతు పిల్లను ఆడిస్తూ సమీపంలోని మట్టి క్వారీ వైపు వెళ్లారు. నీళ్లతో నిండిన క్వారీ గోతులు లోతుగా ఉండటంతో అందులో పడి శ్వాస ఆడక మృతి చెందినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సంఘటన కుటుంబ సభ్యుల్లో విషాదం నింపింది.

**రోడ్డు పనుల కోసం గోతులు తీశారు..**

ఇటీవల గ్రామంలో కొత్తగా రోడ్లు పోశారు. వాటి నిర్మాణం కోసం మట్టి తరలించేందుకు గోతులు తీసినట్లుగా గ్రామస్తులు చెబుతున్నారు. తీసిన గోతులు పూడ్చక పోవడంతో వాటిలో నీళ్లు నిండి ఇలాంటి సంఘటనలు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోతులకు కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**ఎమ్మెల్యే పరామర్శ..**

శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సంఘటనా స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# సర్పంచ్,ఉపసర్పంచ్ కి చెక్ పవర్ రద్దు

దమ్మపేట,సూర్య(మేజర్‌న్యూస్)– దమ్మపేట మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ అయినటువంటి దమ్మపేట గ్రామపంచాయతీలో నిధులు దుర్వినియోగం జరిగిందని ఎట్టకేలకు నిర్ధారణ జరిగింది. దమ్మపేట సర్పంచ్, ఉప సర్పంచ్ చెక్ పవర్లను రద్దు చేస్తూ రూ 5లక్షల 49వేలు 750 ల రికవరీకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ అసలు విషయం ఏమిటి అంటే సంవత్సరాలు గడవటంతో కోట్లల్లో జరిగిన అవినీతిని లక్షల్లో చూపించడంతో అనుమానం వ్యక్తం అవుతుంది. విషయంలోకి వెళ్తే రూ 1కోటి 26 లక్షల అవినీతి జరిగిందని పంచాయతీ వార్డు మెంబర్ల సభ్యులు 2020 ఆగస్టు 24వ తేదీన జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేయగా అదే ఏడాది అక్టోబర్ 12వ తేదీన భద్రాచలం డిఎల్‌పిఓ వచ్చి దర్యాప్తు చెయ్యగా రూ 30 లక్షల 98వేల 650ల నిధులు దుర్వినియోగం జరిగిందని వివరాలు ఇవ్వడం జరిగింది. అప్పటి దర్యాప్తు నివేదికను ఆధారంగా చేసుకొని 2020 నవంబర్ 3వ తేదీన కలెక్టర్ బాధ్యులకు షోకాష్ నోటీస్ ఇవ్వటం జరిగింది. మరలా తిరిగి .2021 జనవరి 8వ తేదీన సుజాతనగర్ ఎంపీ ఓ వచ్చి ఎంక్వయిరీ చేయగా మరల రూ 30 లక్షల 98వేల 650 ల అవినీతి కచ్చితంగా జరిగిందని నివేదికని సమర్పించారు. 2021 వ ఫిబ్రవరి 15వ తేదీన అవినీతికి బాధ్యులైనటువంటి సర్పంచ్, ఉప సర్పంచ్లను 6 నెలలు సస్పెండ్ చేయడం జరిగింది. తర్వాత కోర్టు నుంచి స్టేట్ తెచ్చి సస్పెండ్ ఉత్తరులను రద్దుచేసి మరలా సర్పంచ్ ,ఉప సర్పంచ్ గ విధులను కొనసాగించారు, మరల 2023 నవంబర్ లో కొత్తగూడెం డిఎల్పిఓ పంచాయితీ నిధుల దుర్వినియోగం కోసం దర్యాప్తుకి వచ్చి పంచాయతీకి సంబంధించినటువంటి వార్డు మెంబర్లకి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా దర్యాప్తు చేసి గతంలో రెండుసార్లు దర్యాప్తు చెయ్యగా వచ్చిన రూ 30 లక్షల 98వేల 650 ల అవినీతిని కేవలం రూ 5 లక్షల 49వేల 750 లుగా జరిగిందని తేల్చారు. మొత్తానికి గ్రామపంచాయతీలో అవుతే అవినీతి జరిగిందని తేల్చినప్పటికీ ఎన్నో సంవత్సరాలుగా ఎంతో మంది అధికారులు వచ్చి తనిఖీ చేయగా రూ 30 లక్షల అవినీతిని కేవలం రూ 5 లక్షలుగా చూపించడంతో ప్రజలలో, పంచాయతీకి సంబంధించినటువంటి వార్డు నెంబర్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కొంతమంది ప్రజాప్రతినిధులు, ప్రజలు అనుమానం నివృత్తి చేసుకోవటం కోసం స్థానిక ఎమ్మెల్యే , మంత్రుల దగ్గరికి వెళ్ళటానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారని సమాచారం.

# సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకం..



ఈ సందర్భంగా పట్టణంలోని వినాయక ఫంక్షన్ హాలులో జరిగిన ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యుల ప్రమాణస్వీకారం కార్యక్రమం క్లబ్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు రాజకీయ నాయకులు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన క్లబ్ సభ్యులు యాకతాటి పై ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం వార్తలు సందించాలన్నారు. ప్రభుత్వాలు పని తీరును ప్రజలకు తెలియపరుస్తూ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరిచి ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటూ సమాజానికి మేలు చేసే దిశలో పాత్రికేయులు పయనించాలన్నారు. ఈ క్రమంలోనే ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్‌గా ఎన్నికైన షేక్ దస్తగీర్ ను, క్లబ్ సభ్యులను వేదపండితులు, దైవజ్ఞ కామవరపు విజయమారుతి శర్మ తనయులు కామవరపు పురుషోత్తమ



పూజ్యన్ శర్మ ఘనంగా సన్మానించారు. ఈ దిశలోనే ప్రజా ప్రతినిధులు, అధికారులు క్లబ్ సభ్యులను అభినందించి సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అశ్వారావుపేట నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు, జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లిన రఘువరావు, యువనాయకులు చామర్తి గోపిశాస్త్రి, యర్రగోర్ల రాధాకృష్ణ, మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, మాజీ ఆత్మకమిటీ చైర్మన్ కేవీ సత్యనారాయణ, కాంగ్రెస్ మండల నాయకులు యర్రా వసంతరావు, చీకటి శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు షేక్ గోరె, బీజేపీ జిల్లా నాయకులు గొట్టిపుళ్ళ శ్రీనివాసరావు, మైనార్టీ నాయకులు షేక్ సైదా, మాజీ సర్పంచ్ అంగోతు బాలాజీ, విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావెల్లి అజేయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కక్కిరాల రమేష్, చక్రపు సూర్యనారాయణ, జనసేన మండల అధ్యక్షులు షేక్ రహీం, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల క్రికెట్ పోటీలు





కొత్తగూడెంటౌన్,సూర్య(మేజర్ న్యూస్) –గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భాగంగా ఆదివారం న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, న్యాయమూర్తుల క్రికెట్ పోటీలు రుద్రంపూర్ లోని సింగరేణి కాలరీస్ వారి ప్రొఫెసర్ జయశంకర్ క్రీడా ప్రాంగణం, పాల లచమ్మ గ్రౌండ్ లో జయప్రదంగా ప్రారంభమయ్యాయి. క్రికెట్ పోటీలను కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ బౌలింగ్ చేయగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. పోటీలు ప్రారంభానికి ముందు జరిగిన సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పటేల్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా సింగరేణి యాజమాన్యం వారు క్రీడలను ప్రోత్సహించడంలో ముందు వరుసలో ఉన్నారని, ఫ్లడ్ లైట్లతో కూడిన గ్రౌండ్స్ నందు డే అండ్ నైట్ మ్యాచ్ లను కూడా ఆడుటకు వీలుగా ఉన్న ప్రాంగణాన్ని బార్ అసోసియేషన్ క్రీడలకు అనుమతించినందుకు, కొత్తగూడెం ఏరియా సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజుకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. క్రికెట్ ఆడటకు కావాల్సిన అన్ని వసతులను ఏర్పాటు చేసినందుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ జి. భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి. రామారావు, సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా యాక్టింగ్ జనరల్ మేనేజర్ బి. రవీందర్, జీకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ రమేష్, పర్సనల్ మేనేజర్ బి.శివ కేశవరావు, గౌతంఖని ఓపెన్ కాస్ట్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.వి. మధుకర్ డిప్యూటీ పర్సనల్ మేనేజర్ ఎం. శ్రావణ్ కుమార్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ క్రీడా కార్యదర్శి పిట్టల రామారావు, మాజీ అధ్యక్షుడు అనుబ్రోలు రాం ప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. రాధాకృష్ణ మూర్తి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రెస్ క్లబ్ చైర్మన్‌గా షేక్ దస్తగిరి

అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)– దమ్మపేట ప్రజా ప్రెస్ క్లబ్ నూతన చైర్మన్ గా షేక్ దస్తగిర్(సూర్య దినపత్రిక) ను ఆదివారం ఏకగ్రీవంగా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు వివిధ రకాల పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో పలువురు రాజకీయ నాయకులు మాట్లాడుతూ మీడియా రంగం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా ఉంటూ ప్రజా సమస్యలు తీర్చటంలో కీలక పాత్ర పోషిస్తూ అన్యాయం జరిగిన చోట న్యాయం జరిగేలా చూస్తూ ప్రజల పక్షాన నిలుస్తూ ప్రభుత్వానికి అన్ని రకాల సమస్యలు తెలుపుతూ ఈ నూతన ప్రజా ప్రెస్ క్లబ్ దినదినాభివృద్ధి చెందుతూ అంచెలంచెలుగా ఎదగాలని కోరారు. అనంతరం నూతన అధ్యక్షుడు దస్తగిరి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నన్ను ఎన్నుకున్నందుకు కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. క్లబ్ నియమ నిబంధనలకు లోబడి ఉంటూ క్లబ్ సభ్యులను ఏకతాటిపై ఉంచుతూ ప్రజా సమస్యలే ధ్యేయంగా ముందుకు సాగుతూ అధికారులకు ప్రజా సమస్యలు తెలుపుతూ క్లబ్బును ముందుకు నడుపుతామని ప్రజా ప్రెస్ క్లబ్ ప్రజల క్లబ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సూర్య దినపత్రిక స్టాఫర్ వై సతీష్, నూతన కార్యవర్గ సభ్యులు నాయుడు ముత్యాలరావు, మహమ్మద్ వసీం, బుర్ల కేశవరావు, బజ్జూరి శ్రీనివాసరావు, నడ్డి సాయి, నూనె హనుమంతరావు, మహమ్మద్ సాలార్, షేక్ ఖాసీం, గుల్ల రాంబాబు, షణ్ముఖ పాల్గొన్నారు.



## ఇంటింటికి అయోధ్య అక్షింతల పంపిణి



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని విద్యానగర్ కాలనీలో ఆర్యవైశ్య ప్రముఖులు, మదలకమిటీ మాజీ అధ్యక్షులు తమ్మిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం అయోధ్య శ్రీ రామ మందిరానికి సంభందించిన అక్షింతలను ఇంటింటికి పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ అధ్యక్షులుగా మానాల వెంకటేశ్వర్లు

గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – గుండాల గ్రీన్ఫీల్డ్ వాసవి క్లబ్ అధ్యక్షులుగా మానాల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం ఇల్లందు పట్టణంలోని ఆర్యవైశ్య సత్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మానాల వెంకటేశ్వర్లు గుండాల, ఉపాధ్యక్షులుగా గౌరిశెట్టి శ్రీనివాసరావు ఆళ్లపల్లి, ప్రధాన కార్యదర్శిగా పుల్లఖండ ఉపేందర్ పోలారం, సహాయ కార్యదర్శిగా పొద్దుటూరు సురేష్ కొమరారం, కోశాధికారిగా అనుమోలు వెంకటేశ్వర్లు ఆళ్లపల్లి, ఆల్ ప్రాజెక్ట్ చైర్మన్గా తౌడిశెట్టి నాగరాజు గుండాల, గౌరవ సలహాదారులుగా మానాల నారాయణమూర్తి గుండాల, గౌరిశెట్టి చిన్న సత్యనారాయణ గుండాల, నాళ్ల మనోహర్ మాణిక్యారం తో పాటు 30 మంది సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరిశెట్టి పురుషోత్తం, వ్యామసాని జనార్దన్ రావు,జొన్నలగడ్డ ఉపేందర్ రావ్, శిబిరాల లింగయ్య, అయితా శ్రీశైలం, మానాల ఉపేందర్, చిరునోముల వజ్రం, అనుమోలు వెంకటేశ్వరరావు, తాటిపల్లి సత్యనారాయణ, తమ్మిశెట్టి రాంబాబు, నరేష్, వేణు,కార్తీక్, చిరునోముల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## జాగృతి అయోధ్య ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ రంగాకిరణ్



కొత్తగూడెంటౌన్,సూర్య(మేజర్ న్యూస్) –జాగృతి అయోధ్య సన్నివేశాలతో రూపొందించిన ప్రత్యేక సంచికను కొత్తగూడెం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు కే వీ రంగాకిరణ్, అర్ ఎస్ ఎస్ ఖమ్మం విభాగ్ కార్యవహక చెవురి రామచంద్రరావు లు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్య సమస్య దాని పుట్టుపూర్వోత్తరాలు పరిష్కారం అయ్యేవరకు హిందువులు ఏ విధంగా పోరాటాలు చేశారు, ఉద్యమాలు ఏ విధంగా సాగాయి, కరసేవ కార్యక్రమాలు ,వారు చేసిన త్యాగాలు సాధుసంతులు విశ్వహిందూ పరిషత్ ఉద్యమాన్ని ముందుండి ఏ విధంగా నడిపించింది, సుంప్రీం కోర్టు తీర్పు, రామ జన్మ భూమి ట్రస్ట్ ఏర్పాటు, మందిర్ శంకుస్థాపన, కర సేవకుల అనుభవాలు, అభిప్రాయాలు ఇలాంటి విషయాలను ఈ ప్రత్యేక సంచికలో పొందుపరచడం జరిగిందని తెలిపారు. ఈ సంచిక చదివితే అయోధ్య పై పూర్తి అవగాహన కలుగుతుందని ప్రతి ఒక్కరు ఈ సంచికను చదవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయుడు నాగేశ్వరరావు, చిలుకూరి రమేష్ నరేంద్రబాబు, చింతలచెరువు శ్రీనివాసరావు,ద్రవ్ సింగ్, గొడుగు శ్రీధర్, కోండి ప్రభాకర్, సందీప్ రెడ్డి,గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మీకోసం మేమున్నాం టీం వారాంతపు అన్నదానం

**– దాతలు నిమ్మగడ్డ ఆనంద్ కుటుంబ సభ్యులు**



చర్ల, సూర్య (మేజర్ న్యూస్) – చర్ల మండల కేంద్రంలో ప్రతి ఆదివారం దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్న వారాంతపు అన్నదాన కార్యక్రమానికి ప్రతివారం ఎందరో ఆదివాసి గిరిజనులు, యాచకులు, పేద ప్రజలు మీకోసం మేమున్నాం సహాయ కమిటీ నిరంతర ప్రక్రియగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ ఆదివారం దాతలు నిమ్మగడ్డ ఆనంద్ వారి కుటుంబ సభ్యుల వితరణతో ఆదివారం మండలంలోని గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 200 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగిందని కమిటీ ముఖ్య సభ్యులు నీలి ప్రకాష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి ఈ విధంగా అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, ప్రతీ ఒక్కరూ కూడా ఇలాంటి ఆలోచన చేస్తే ఎంతో మంచిదని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మగడ్డ శ్రీమన్నారాయణ దంపతులు, ముమ్మనేని అరవింద్, దొడ్డ ప్రభుదాస్, దొడ్డి తాతారావు, సూరిబాబు, రమణారావు,మర్ల ప్రసాద్, కొమరవరపు రవి,పరిటాల రమణ, గొమ్ముగూడెం చారి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ రామ్ మందిర్లో నేడు ఘనంగా రథయాత్ర ఏర్పాట్లు

**–విద్యుత్ దీపాలతో ముస్తాబైన రామ్ మందిర్**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–శ్రీరామ జన్మభూమి ప్రాణ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా స్థానిక శ్రీ బాలాజీ రామ్ మందిర్ లో ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. విద్యుత్ దీపాలతో అలంకరించిన దేవాలయం లో భక్తుల కోసం నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. అంబరాన్ని అంటినన సంబరాలతో వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను పట్టణానికి చెందిన ప్రముఖులు దగ్గరుండి పర్యవేక్షించారు. నేడు అయోధ్యలో జరుగుతున్న సీతారాముల విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలను వీక్షించేందుకు భక్తులకు లైవ్ లో ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆలయానికి వచ్చే భక్తుల కోసం అన్నదాన కార్యక్రం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సదవకాశాన్ని పట్టణ ప్రజలు భక్తులు వినియోగించుకుని సీతారాముల కరుణ కటాక్షాన్ని పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు.



# ప్రజా సమస్యలు,అవినీతిని వెలికి తీయటంలో 'సూర్య' సూపర్బ్

**- సూర్య కథనాలు ఆలోచింప చేస్తాయి**

**- సూర్య దినపత్రిక 2024 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎం.ఎల్.ఏ డా.మట్టా దంపతులు.**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**



ప్రజా సమస్యలు అవినీతిని వెలికి తీయడంలో సూర్య పత్రిక మొదటి స్థానంలో ఉందని ప్రశంసించారు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ విజయకుమార్ దంపతులు. ఆదివారం పట్టణంలోని ఎం.ఎల్.ఎ క్యాంపు కార్యాలయంలో నేటి దినపత్రిక సూర్య 2024 నూతన క్యాలెండర్ ను సూర్య పత్రిక సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ నిమ్మగడ్డ శ్రీకాంత్ ఆద్వర్యంలో ఎం.ఎల్.ఎ దంపతులు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సూర్య పత్రికలో వచ్చే కథనాలు ఆలోచింప చేసేవిగా, ఆచరించే విధంగా ఉంటాయని, ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను వెలికితీస్తూ, ప్రజల పక్షాన నిలబడటమే కాకుండా సమస్యల పరిష్కారానికి సూర్య పత్రిక ప్రధాన్యతనిస్తుందన్నారు. అవినీతి అధికారులకు సింహ స్వప్నంలా మారి వారి బడతం పట్టే పత్రిక సూర్య పత్రిక అని కొనియాడారు. రానున్న రోజుల్లో మరిన్ని మంచి కథనాలు అందిస్తూ పత్రికా రంగంలో ముందుకు దూసుకుపోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కమల్ పాషా, సాయి శ్రీను, విరివాడ అజయ్, దిలీప్ ,ఇమ్రాన్, శివ,విలేకరులు అరికే కిరణ్ కుమార్,వినుకొండ శ్రీనివాసరావు, బుడేన్, మల్లీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు క్షేత్రస్థాయి లో పర్యటించి పనుల పురోగతిని పర్యవేక్షించాలి

**సమీక్ష సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**






ఖమ్మం, (సూర్య, బ్యూరో )అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తు, పనుల పురోగతిని పర్యవేక్షించాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి పాలేరు నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులు జవాబుదారితనంతో పనిచేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి, ప్రభుత్వ వ్యవస్థలపై నమ్మకం కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు 24%ఇ%7 అందుబాటులో ఉండాలని, ఏ సమయంలో అయిన డాక్టర్ ఉంటారని ప్రజల్లో నమ్మకం రావాలని అన్నారు. ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, మార్చి నెలాఖరులోగా అన్ని హెల్త్ సబ్ సెంటర్ల భవనాలు అందుబాటులోకి తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనను పటిష్ట పరచాలన్నారు. మూతబడ్డ పాఠశాలల వివరాలు సమర్పించాలని, వారిని పునఃప్రారంభం చేయుటకు చర్యలు చేపట్టాలని అన్నారు. సమ్మర్ లోనే పిల్లల నమోదుకు ప్రత్యేక కార్యాచరణ చేయాలన్నారు. పాఠశాలల్లో కనీస మౌళిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని, విద్యార్థులకు తగ్గట్టు టాయిలెట్ల సౌకర్యం వుండాలని తెలిపారు. పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం పై నివేదిక సమర్పించాలన్నారు. మండల విద్యాధికారుల ఖాళీల భర్తీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్ఎంఎస్ఏ ద్వారా చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నర్సింగ్ కళాశాల భవనం నాణ్యత ప్రమాణాలతో, అగ్రిమెంట్ సమయంలోగా పూర్తి చేయాలన్నారు. తిరుమలాయపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 30 పడకల నుండి, 100 పడకలకు అప్ గ్రేడ్ అయిందని, అందుకు అనుగుణంగా భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆపరేషన్ థియేటర్, కాంపౌండ్ వాల్ తదితర పనుల త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కూసుమంచిలో ఆయుష్ భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. టెండర్ ప్రక్రియలో ఉన్న చెక్ డ్యామ్ పనుల వివరాలు సమర్పించాలన్నారు. పాలేరు కెనాల్ మెయిన్ అప్ స్ట్రీమ్, డౌన్ స్ట్రీమ్ లో ఉన్న భూములన్నీ డిమార్కు చేసి, ఫెన్సింగ్ చేపట్టాలన్నారు. నాయకన్ గూడెం లో ఐబీ విశ్రాంతి గృహ నిర్మాణానికి టెండర్ రీకాల్ చేయాలన్నారు. ఎన్ఎస్పీ, ఎస్ఆర్ఎస్పి మంజూరు పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలన్నారు. పెద్దతాండ, ఏదులాపురం, గుడిమల్ల, చిన్నవెంకటగిరి గ్రామాల్లో పురోగతిలో ఉన్న, ఇంకనూ ప్రారంభం కాని పనుల వివరాలు సమర్పించాలన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళల ప్రయాణికులు పెరిగినట్లు, అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణమై చర్యలు తీసుకోవాలన్నారు. సేకరించాల్సిన భూమిలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలు సమర్పించాలన్నారు. వరదకు అనుగుణంగా వెడల్పు ఉండాలన్నారు. లిఫ్ట్ ఇర్రిగేషన్లన్ని పనిచేయు స్థితిలోకి తేవాలన్నారు. గ్రామాల్లో వ్రేలాడే విద్యుత్ వైర్లు లేకుండా చేయాలన్నారు. గ్రామాలు అవసరానికి ఉన్న చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేయాలన్నారు. హైటెన్షన్ తీగలు ఇండ్లపై నుండి ఉంటే షిఫ్టింగ్ కి చర్యలు తీసుకోవాలని భవనాలు మంజూరుకాని అంగన్వాడీ భవనాలు ఇజిఎస్ లో చేపట్టుటకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మరమ్మత్తులు, కాంపౌండ్ వాల్, టాయిలెట్ల నిర్మాణం కావాల్సిన చోట ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. పాలేరు నియోజకవర్గానికి మంజూరయిన మినీ స్టేడియం నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మద్దులపల్లి మార్కెట్ నిర్మాణ పనులు జులై కల్లా పూర్తయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగంచే చేపట్టే పనుల్లో వేగం పెంచాలన్నారు. పనుల పురోగతిలో సమస్యలు ఉంటే వెంటనే దృష్టికి తేవాలని మంత్రి అన్నారు. ప్రజలకు మంచి సేవలు అందించడానికి అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అన్నారు. పశు వైద్యశాలల్లో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. పశువులకు టీకాలు, మందుల సరఫరా చేయాలన్నారు. గట్టు సింగారం, ముజ్జుగూడెం లలో శిథిలావస్థకు చేరిన పశు వైద్యశాల భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు. గొర్రెల అభివృద్ధి పథకం విషయమై త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. స్వంత

## ఓటరు జాబితా ను బి.ఎల్. ఓ లు జాగ్రత్తగా పరిశీలించాలి

**- పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



ఖమ్మం, (సూర్య బ్యూరో)ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో బిఎల్ఓ లు ఓటరు జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం కలెక్టర్, స్థానిక జిల్లా అటవీ అధికారి కార్యాలయంలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 20, 21 తేదీలలో నిర్వహించిన ప్రత్యేక ప్రచార కార్యక్రమ ప్రక్రియను పరిశీలించారు. ఓటరు జాబితాలో చనిపోయిన ఓటర్లు, 100కు పైగా వయసున్న ఓటర్లు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లు, చిరునామా మారిన ఓటర్ల పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. ఓటరు జాబితాలో ఉన్న అన్ని పేర్లను పరిశీలించాలన్నారు. ఓటరు జాబితా పై వచ్చిన అభ్యంతరాలపై దృష్టి కేంద్రీకరించాలని, అలాగే ఓటరు జాబితాలో తొలగింపులపై సైతం దృష్టి సారించాలని అన్నారు. బిఎల్ఓ లకు ఎన్ని దరఖాస్తులు వచ్చినది, ఎన్ని పరిష్కరించినది అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓలు తమ పరిధిలోని అర్హత గల ప్రతిఒక్కరు ఓటు హక్కును పొందేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఖమ్మం అర్బన్ తహసీల్దా సిహెచ్ స్వామి, బిఎల్ఓ తదితరులు ఉన్నారు.

## క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి ఎం.ఎల్.ఎ

**ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు**

ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:క్రీడారంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని వైరా ఎం.ఎల్.ఎ మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఏన్కూర్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో జరుగుతున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. విజేతలకు ఎం.ఎల్.ఎ రాందాస్ నాయక్ బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఎంతోమంది ఉన్నారని, క్రీడా రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ యొక్క బహుమతులు దాతలుచేసిన వాళ్ళు 1వ బహుమతి శేట్టపల్లి వెంకటేశ్వరరావు, 2వ బహుమతి చందమామ నరసింహారావు, 3వ బహుమతి కూరాకులరమేష్, 4వ బహుమతి కొప్పుల ప్రభావతి రెడ్డి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు స్వర్ణ నరేందర్, సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, వేముల కృష్ణ ప్రసాద్, భూక్య లాలు నాయక్, మహిళ నాయకురాలు కొప్పుల ప్రభావతి రెడ్డి, చందమామ నరసింహారావు, మాళోత్ నరసింహారావు, శోభన్ నాయక్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.





# ప్రకృతి విశ్వవిద్యాలయం ఏర్పాటు నా లక్ష్యం

## ఆరోగ్యవంతమైన సమాజంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి భారత జాతీయ ఆరోగ్య సమ్మేళనంలో పలువురు వక్తలు







**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

భవిష్యత్ తరతరాలకు ప్రకృతి వైద్యం అందేలాగా, ఆరోగ్య సమాజం కోసం వైద్యులను తయారు చేసేందుకు నేలకొండపల్లి లో ప్రకృతి యూనివర్సిటీ ని స్థాపించాలన లక్ష్యంతో ఉన్నట్లు సిద్ధార్థ యోగ విద్యాలయం, డాక్టర్ రామచంద్ర చారిటబుల్ ట్రస్ట్, డాక్టర్ కె.వై.రామచంద్రరావు అన్నారు. మండల కేంద్రంలో యోగా విద్యాలయంలో ఆదివారం నిర్వహించిన భారత జాతీయ ఆరోగ్య సమ్మేళనం లో ఆయన ప్రసంగించారు.విద్యార్థి స్థాయి నుంచే మంచి ఆహారపు అలవాట్లు అలవర్చుకోవటానికి అన్ని పాఠశాలలు. విద్యాలయాల ద్వారా ఆరోగ్య చైతన్యాన్ని అందించాలని సూచించారు.దేశ వ్యాప్తంగా ఉన్న ఆరోగ్య శ్రేయభిలాషులకు శిక్షణ ఇచ్చేందుకు నేలకొండపలి లో ఆరోగ్య యూనివర్సిటీని ఏర్పాటు చేయాలనేపోయిందని లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ఎందుకు మీరంతా సహకరిస్తేనే ఇది సాధ్యమని అన్నారు. ఆరోగ్య ఉద్యమమును సంఘటితం చేయాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో ఉమ్మడి ఏపీ మాజీ మంత్రి మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మానసిక శాంతి కోల్పోతున్నట్లు తెలిపారు. కార్పొరేట్ హాస్పిటల్లో అనారోగ్యంను పెట్టుకొని దోపి చేస్తున్నాయని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి ప్రేమికులు కావాలని అన్నారు. సహజ జీవనాన్ని గాంధీ అనుసరించారని అన్నారు. గాంధీ ప్రకృతి వైద్యం కు ప్రాథమిక ఇచ్చారని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతి కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ రకాల దేశం వాలి విత్తనాలు వంటకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గేయ రచయిత అందెశ్రీ శని గాయని విజయలక్ష్మి తన పాటలతో అలంకరించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ఈటెల జమున వైద్యులు పద్మ, వివిధ ప్రాంతాలకు చెందిన వివిధ విభాగాలలో అనుభవజ్ఞులైన వారి అభిప్రాయాలను వివరించారు. పలు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# ఉత్కంఠంగా ఎలక్ట్రికల్ ఎన్నిక

## అధ్యక్ష చెల్లా. వెంకన్న





కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...మండలంలోని ప్రవేట్ ఎలక్ట్రికల్ వర్కర్ల ఎన్నిక ఉత్కంఠంగా సాగింది.మండల కేంద్రంలోని శనివారం ప్రవేట్ వర్కర్ల సమావేశాన్ని గన్ని,ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించారు.మాజీ అధ్యక్షులు పగడాల.నగేష్ మాట్లాడుతూ...ప్రమాద సమయంలో ప్రవేట్ వర్కర్లకు ఎటువంటి కష్టమొచ్చిన ప్రభుత్వం ఆదుకోవాలని,ప్రమాద భీమా 5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మన వర్కలు అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని నూతన కమిటీ గా ఎన్నికైన వారు యూనియన్ ఆలోచనతో పనిచేయాలని కోరారు....ఉత్కంఠంగా నూతన కమిటి ఎన్నిక.మండలంలో ఉన్న 100 మంది ప్రవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ నూతన కమిటీని ఎన్నుకొనుటకు ఎన్నికలు నిర్వహించారు.అధ్యక్షులుగా గుదే.నాగేశ్వరావు, చల్ల.వెంకన్న ఇద్దరు పోటీపడటంతో ఉత్కంఠ నెలకొంది.సీక్రెట్ ఎన్నికలు నిర్వహించటంతో మెజార్టీ ఓట్లు చల్లా.వెంకన్న కు వచ్చాయి. అధ్యక్షులుగా చెల్లా.వెంకన్న,ఉపాధ్యక్షుల్లా గుదే.నాగేశ్వరావు,కార్యదర్శి దేవర.నాగరాజు, కోశాధికారి వెంకన్న,కనపర్తి. కొండల్ రావు,గౌరవ అధ్యక్షులుగా కొల్లిపాక.వెంకటేశ్వర్లు ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వెంకన్న మాట్లాడుతూ... వర్కర్ల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీచ్చారు.నాపై నమ్మకంతో నా ఎన్నికకు సహకరించిన ఓట్లు వేసి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# స్తంభాద్రి లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్** ఖమ్మం నగరంలోని స్తంభాద్రి లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు మంత్రిని సాదరంగా ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. ప్రత్యేక పూజల్లో మంత్రి పొంగులేటి పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు పొంగులేటిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు.



# బాలరాముడి ప్రాణ ప్రతిష్టను విజయవంతం చేయండి

## బిజెపి రాష్ట్ర నాయకులు సహా ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి



ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్ )అయోధ్యలో నిర్మిస్తున్న రామ మందిరం సర్వాంగ సుందరంగా సిద్ధమైందని నేడు ప్రతిష్టాపనోత్సవాన్ని విజయవంతం చేయాలని బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు సహా ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం నగరంలో ఎన్.ఎస్.పి లో గల రామ మందిరంలో మందిరాన్ని శుభ్రం చేసిన అనంతరం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలోజిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముడు జన్మించిన పుణ్యభూమి ఎన్నో వివాదాలు మరెన్నో ఆందోళనలు అవన్నీ సమస్య పోయాయని రాముడు పుట్టింది అక్కడే అని బలంగా నమ్మే కోట్లాది భక్త హృదయాలు ఒప్పొంగేలా, భవ్యమైన దివ్యమైన మందిరంలోకి రామచంద్ర ప్రభు భక్త కోటి ఆర్తి తీరేలా బలరాముడిగా నేడు తొలి దర్శన భాగ్యం ప్రజలకు కలిగించబోతున్నాడనీ అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, తన రాజకీయ ప్రముఖులు పీఠాధిపతులు, మఠాధిపతులు, ఆధ్యాత్మిక ఇతర రంగాల ప్రముఖులు ప్రపంచం నలుమూలల నుంచి తరలివస్తున్న భక్తజనం సాక్షిగా శాస్త్ర పద్ధతుల్లో ప్రతిష్టించనున్నారు. దేశంలోని ప్రజలకు ఇప్పటికే బలరాముడి అక్షంతలు ఇంటింటికి అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై మాట్లాడుతూ జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి అభ్యర్థుల గెలుపుతోటే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో దేవకి వాసుదేవరావు, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి ధనియాకుల వెంకటనారాయణ యాదవ్, శ్యామ్ రాథోడ్, కోటేశ్వరావు, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్ ను వివాహం చేసుకున్న యువకుడు

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** ఖమ్మం జిల్లా ఏన్కూరులో ట్రాన్స్ జెండర్ ను ఓ యువకుడు వివాహం చేసుకొని ఆదర్శంగా నిలిచాడు వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్టీఆర్ జిల్లా విసన్నపేట మండలనికి చెందిన నందు అనే యువకుడు ఇంస్టాగ్రామ్ లో ఏన్కూర్ కు చెందిన ట్రాన్స్ జెండర్ నక్షత్రాతో పరిచయం ఏర్పడింది. రెండేళ్లుగా వారిద్దరూ ప్రేమించుకున్నారు. ఆదివారం ఏన్కూరు మండలం గార్లఒడ్డు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ట్రాన్స్ జెండర్ల సమక్షంలో వారు పెళ్లి చేసుకున్నారు.

# చైన్ స్నాచర్ అరెస్ట్

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో కొంతకాలంగా వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని పట్టణ సి.ఐ మోహన్ బాబు శనివారం అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం ఆదివారం రిమాండ్ కు పంపారు.నిందితుడి నుంచి 20 , 34 గ్రాముల బంగారం ముద్దలతో పాటు బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్ స్వాధీన పరుచుకున్నట్లుగా తెలిపారు. సత్తుపల్లి టౌన్ సి.ఐ మోహన్ బాబు తెలిపిన వివరాల ప్రకారం వేంసూరు మండలం, లచ్చన్న గూడెం గ్రామానికి చెందిన ఇమ్మడి రాము ఇటీవల సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో వరస దొంగతనాలకు పాల్పడుతున్నాడని, 2023 ఫిబ్రవరిలో సత్తుపల్లి మండలంలోని కాకర్లపల్లికి చెందిన గార్లపాటి పుష్పవతి మెడలోని నాన్ తాడు లాక్కొని పరారయ్యాడని. అనంతరం 2023 జూలైలో సత్తుపల్లి పట్టణంలోని తుమ్మూరు రామారావు వీధిలో జంగాల కనక రత్నం మెడలోని రెండు పేటల నాన్ తాడు అపహరించాడన్నారు. అదే సంవత్సరం అక్టోబర్ లో పట్టణంలోని రమాకాంత్ ఆసుపత్రి రోడ్డులో బొమ్మరెడ్డి విజయలక్ష్మి మెడలోని బంగారు చైన్ లాక్కుని పరారయ్యాడని. బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరుపుతున్న నేపథ్యంలో శనివారం బస్టాండ్ రింగ్ సెంటర్ లో అనుమానాస్పదంగా కనిపించిన ఇమ్మిడి రామును అదుపులోకి తీసుకుని విచారించినట్లుగా ఇన్స్పెక్టర్ తెలిపారు. దీంతో చోరీకి సంబంధించిన వివరాలు వెలుగులోకి వచ్చినట్లుగా పేర్కొన్నారు. నిందితుడిని రిమాండ్ కు తరలిస్తూ అతని నుంచి రూ.3.20 లక్షల విలువగల సొత్తు స్వాధీన పరుచుకున్నట్లుగా తెలిపారు.

# డిసిఎంఎస్ చైర్మన్ శేషగిరిరావు అవినీతి అక్రమాలపై కేసులు నమోదుచేయాలి

**-నకిలీ పహాణీలతో భారీగా రుణాలు పొందారు**

**-చైర్మన్ పదవికి అనర్హుడు**

**-విలేఖరుల సమావేశంలో గంగదేవిపాడు సొసైటీ డైరెక్టర్లు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్ )**




డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు తన పదవిని అడ్డుపెట్టుకొని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని, అతనిపై చర్యలు తీసుకొని చైర్మన్ పదవికి అనర్హులుగా ప్రకటించి అతనిపై సివిల్, క్రిమినల్ కేసులు నమోదుచేయాలని గంగదేవిపాడు ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్లు పాసంగులపాటి లక్ష్మినారాయణ, పొనుగోటి రమేష్‌బాబు, షేక్ బ్రహ్మం, లక్ష్మిదేవిలు ఆరోపించారు. ఆదివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాయల శేషగిరిరావు తన కుటుంబ సభ్యులకు ఎటువంటి భూమి లేనప్పటికీ నకిలీ పహాణీలు సృష్టించి పెద్దఎత్తున రుణాలు తీసుకున్నారని విమర్శించారు. రాయల దయానా భర్త రేవంత్ కుమార్ పేరుతో 3 ఎకరాలు, రాయల యమున భర్త రఘునందన్ ఖాతా నెంబర్ 1838తో భారీగా రుణాలు పొందారని అదేవిధంగా రాయల శేషగిరిరావు, రాయల రేవంత్ కుమార్, రాయల పద్మావతి పేరులతో రుణాలు పొందారని ఆరోపించారు. జిల్లా సహకార సంఘం బ్యాంకు నుండి 2018 అక్టోబర్ 24న 27లక్షల వాహన రుణం రాయల శేషగిరిరావు పొందారని ఆరోపించారు. ఈ రుణం గత సంవత్సరం జనవరి 24లోగా చెల్లించాల్సి ఉండగా నేటికి ఇంకా 25 లక్షల 93వేల 969రూపాలయలు చెల్లించకుండా ఎగనామం పెట్టాడని అతనికి నోటీసులు ఇచ్చినా కూడా బాకీ చెల్లించలేదని, అదీకాక అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ తన పదవిని అంటుపెట్టుకొని ప్రజాధనాన్ని కాజేశాడని ఆరోపించారు. దొంగ పహాణీలు సృష్టించి గంగదేవిపాడు సొసైటీలో రుణాలు పొంది విదేశాలకు పారిపోయిన రాయల దయానా భర్త రేవంత్‌కుమార్ పాస్ పోటో విసాలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. డిసిఎంఎస్ చైర్మన్‌గా ఉంటూ అవినీతి అక్రమాలకు పాల్పడిన రాయల శేషగిరిరావుపై సివిల్ , క్రిమినల్ కేసులు నమోదుచేసి ఆ పదవికి అనర్హుడని అధికార యంత్రాంగం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు కన్నెపోగు రుక్మిణి, జి వెంకట్, వి రాములు, సిహెచ్ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# కొంగర పురుషోత్తం, బిక్కసాని వెంకటరత్నమ్మ దాతృత్వం అభినందనీయం

**-రెబ్బవరం పాఠశాల పూర్వ విద్యార్థి కొండబాల కోటేశ్వరరావు**

వైరాసూర్యమేజర్ న్యూస్:



రెబ్బవరం గ్రామంలో గ్రామ సర్పంచ్ సాధం.రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ కుటుంబ సభ్యులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఖమ్మం వాస్తవ్యులు శ్రీ కొంగర పురుషోత్తం రావు మరియు శ్రీమతి బిక్కసాని వెంకటరత్నమ్మ రెబ్బవరం గ్రామంలో పది లక్షల రూపాయలతో యువతకు పెద్దలకు మరియు బహుళ ప్రయోజనాల దృష్ట్యా బిక్కసాని వెంకటరత్నమ్మ తల్లిదండ్రులు బిక్కసాని నర్సయ్య, మంగమ్మ గార్ల జ్ఞాపకార్థం గ్రంధాలయం ఏర్పాటు చేయటం గొప్ప శుభ పరిణామమని రెబ్బవరం పాఠశాల పూర్వ విద్యార్థి కొండబాల.కోటేశ్వరరావు తెలియజేశారు. ఆదివారం ఉదయం గం. 9: 30 నిమిషాలకు గ్రామంలోని పెద్దల సమక్షంలో ఈ గ్రంథాలయం అందుబాటులో తీసుకువచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం మరికొందరికి స్ఫూర్తిదాయం కలగాలని గ్రామంలో ఉన్నటువంటి గ్రామ సర్పంచ్, గ్రామ ప్రముఖులు, యువత పెద్దలు హర్షం వెలిబుచ్చుతూ ఆర్థిక సహకారం అందజేసినటువంటి వెంకటరత్నం గారిని కొంగర పురుషోత్తం గారిని గ్రామస్తులు అభినందిచారు. ఈ కార్యక్రమంలో బిక్కసాని సీతయ్య, బిక్కసాని దామోదర్ రావు , పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మోత్కూరు మధు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు హెల్పింగ్ హాండ్ సభ్యులు యలమద్ది వెంకటేశ్వర్లు వైవి సయ్యద్ షఫీ వెలిసెట్టి నరసింహారావు మండల విద్యాశాఖ అధికారి కె వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ దాసరి దానియేలు, గుత్తా శ్రీనివాసరావు,భత్తుల వెంకటేశ్వర్లు ప్రసాదరావు కొండబోలు వెంకటేశ్వరరావు త్రిపురనేని జానకి బోస్, చావా రమేష్ బాబు వై నాగేశ్వరరావు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ ని అందుకున్న సేవా మూర్తులు సైదులు



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-**

ముదిగొండ మండలం ఏడవల్లి గ్రామానికి చెందిన యరకల సైదులు చేస్తున్న సామాజిక సేవలను గుర్తించిన ది యునైటెడ్ థియలాజికల్ రీసెర్చ్ యూనివర్సిటీ న్యూయార్క్ వారు శనివారం బేగంపేట మారి గోల్డ్ హెరీటల్ లో న్యూ మాంక్స్ కుంగ్ ఫు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సైదులు కు డాక్టరేట్ పట్టాను కౌన్సిల్ జనరల్ ఆఫ్ టర్కీ యాల్మన్ అర్హాన్ ఒఖాన్ చేతుల మీదుగా స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ గ్రహీత సైదులు మాట్లాడుతూ డాక్టరేట్ పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తనకు డాక్టరేట్ ప్రధానంతో సామాజిక సేవలో తనకు బాధ్యత మరింత పెరిగింది అన్నారు. తన డాక్టరేట్ ను ప్రజలకు అంకితం చేస్తున్నన్నారు. ఇంకా పేద ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. డాక్టరేట్ ప్రధానం చేసిన యూనివర్సిటీ నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంగ్ ఫు ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం ఎన్ రవి కుమార్, సినీ హీరో లు డా. నరేష్ ,డా. మురళీమోహన్, డా.కుంచపు రాంబాబు మరియు ప్రముఖ నటీమణులు మాజీ ఎంపీ డా. సుమలత, మాజీ ఎమ్మెల్యే డా. జయసుధ, పవిత్ర లోకేష్, డా. మాదాల రవికుమార్, శివమణి, నవీన్ , ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తాడోజు శ్రీకాంత్ రాజ్, ఆరాధ్య ఫౌండేషన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు గనగాని నరసింహ, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఆకవరం లక్ష్మణచారి, ఎలిమినేటి జహంగీర్, కల్వల నరేష్, బుంగపట్ల యాకయ్య, దబ్బేటి సోంబాబు గౌడ్, గిరగాని వీరేందర్, ఆచారి, జైపాల్ నాయక్ తదితరులున్నారు. డాక్టరేట్ పొందిన యరకల సైదులు కి ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# తాగూర్ దూర విద్యా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కోఆర్డినేటర్



వైరాసూర్యమేజర్ న్యూస్:

స్థానిక తాగూర్ విద్యా సంస్థల లోని ఇంటర్ దూర విద్యా కేంద్రాన్ని ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు. సందర్శించి విద్యార్థులకు తగిన సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా పాపారావు. మరియు కోఆర్డినేటర్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ దూర విద్యా కేంద్రం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చదువు మధ్యలో మానేసిన వారి కోసం ప్రత్యేకంగా ఈ కేంద్రాన్ని ప్రారంభించిందని దానిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు ఆదివారం జరిగే ప్రతిరోజు క్లాసుకి హాజరై తమ నైపుణ్యాన్ని పెంచుకొని మంచి మార్కులు సాధించటం ద్వారా భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. చదువు మధ్యలో మానివేసిన వారి కోసం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలియజేశారు. స్థానికంగా ఉన్న వైరా తాగూర్ దూర విద్యా కేంద్రం ఫలితాలలో అగ్రస్థానంలో ఉన్నదని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాగూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్,అసిస్టెంట్ కోఆర్డినేటర్ కృష్ణారావు,కౌన్సిలర్స్ లింగారావు, నాగలక్ష్మి, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు అన్ని వసతులు కల్పించాలి

**- నంబూరి మధు. లైన్స్ క్లబ్ వైస్ డిస్టిక్ గవర్నర్ -టూ**

వైరాసూర్యమేజర్ న్యూస్:-



అంగన్వాడి కేంద్రాలు కు కావలసిన అన్ని వసతులు కల్పించగలిగినట్లయితే చిన్నారులను భావిభారత నిర్మాతలుగా తీర్చిదిద్దవచ్చు అని, గతంలో పలు అంగన్వాడీ కేంద్రాలకు వివిధ రకాలైన వసతులు సామాగ్రి సమకూర్చనామని లయన్స్ క్లబ్ వైస్ డిస్టిక్ గవర్నర్ 2 నంబూరు మధు, క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు మాట్లాడినారు. లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన దుద్దుపూడి అంగన్వాడి కేంద్రం నందు తెల్లాకుల సందీప్ శైలజ దంపతుల కుమార్తె పాన్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడి కేంద్రానికి ఐరన్ రాక్ మరియు విద్యార్థుల విద్యాభివృద్ధి పెంపొందించడానికి అవసరమయ్యే టీచింగ్ మెటీరియల్ ను అందజేస్తూ వారు మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, తాడికొండ రాము, చింతొజు నాగేశ్వరరావు, సీత, కన్యదారి హనుమాయమ్మ, కట్ల సురేష్, పులి కృష్ణార్జునరావ్, తెల్లాకుల సందీప్ శైలజ, పాన్యశ్రీ, అంగన్వాడి ఉపాధ్యాయులు అరుణ గ్రామస్తులు తల్లితండ్రులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని పాన్యశ్రీని అభినందించినారు.

## కోయచలక ఎంపీటీసీ దంపతుల పాప ఆరాధన ( హనీ )బర్డ్డే వేడుకలు, అక్షరాభ్యాసం



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

జనవరి 21 రఘునాథపాలెం మండలం కోయ చలక గ్రామం ఎంపీటీసీ సభ్యులు బలుసు పార్టీ సుజాత, నాగేశ్వరరావు దంపతుల కు మార్తె ఆరాధన ( హనీ ) పుట్టినరోజు వేడుక, అక్షరాభ్యాసం స్థానిక ఆర్.సి.యం చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని చర్చి ఫాదర్ కొమరవెల్లి జోసెఫ్ చే కేక్ కటింగ్ అక్షరాభ్యాసం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ సందేశమిస్తూ మీ పాప ఆరాధన (హనీ) దేవునీ దయ యందును, విద్య యందు, ఆరోగ్య మందును ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని మంచి భవిష్యత్తు మెండుగా ఉండాలని ప్రభువు దయ ఎల్లప్పుడూ మీ మీ కుటుంబం అభివృద్ధి పదములోకి ముందుకు సాగాలని చర్చి ఫాదర్ కొమరవెల్లి జోసెఫ్ ప్రత్యేక ప్రార్ధనలు చేసి దీవెనలు అందించారుఈ కార్యక్రమంలో సంఘస్తులు విశ్వాసులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి పథకం స్పూర్తి దాయకం

**- రామగిరి కుటుంబానికి ఆరు లక్షల చెక్కు అందజేత**

**- ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రారంభించిన కుటుంబ సంక్షేమ నిధి పథకం స్పూర్తిదాయకమైనదని మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలను ఆదుకుంటుందని ఇలాంటి పథకాలను ఇతర సంఘాలు కూడా అమలు చేసే ప్రయత్నం చేస్తూ సామాజిక స్పృహ కలిగి ఉండటం అవసరమని సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పెనుబల్లి మండల మహాసభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాగమయి హాజరయ్యారు. ఇటీవల మరణించిన రామగిరి హనుమ ంతరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిదికి సంబంధించిన ఆరు లక్షల రూపాయల చెక్కును కుటుంబానికి అందించారు. విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, అలుగోజు చిన్నస్వామి, గూడూరు మాధవరెడ్డి, కీసర వెంకటేశ్వరరెడ్డి, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, వంగా దామోదర్ రావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, వసుమర్తి విశ్వనాద్, గోదా చెన్నారావు, అధ్యక్షులు వీరస్వామి, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావ దుర్గాభవాని, రాష్ట్ర కార్యదర్శి, కోశాధికారి జి. నాగమణి, జిల్లా అధ్యక్షులు జీవీ నాగమల్లేశ్వరరావు, సీనియర్ నాయకులు బండి నరసింహారావు, జిల్లా మండల బాధ్యులు వివి రామారావు, జి.వీరస్వామి, ఎన్హెచ్ ప్రసాద్, రంగబాబు, కే నాగేశ్వరరావు, హనుమంతు, జి. రవికుమార్, జి.విజయలక్ష్మి బి.కృష్ణారావు, బి.వెంకటేశ్వర్లు వి.తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో గోల్డ్ మెడల్స్ సాధించిన

**-టేకులపల్లి గురుకుల విద్యార్థినిలు**




**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

జనవరి 21 ఖమ్మం నగరం ఖమ్మం జిల్లా మధి రలో స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్ షిప్ వీరన్న కరాటే అకాడమీ ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో ఖమ్మం టేకులపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి అండర్ 14 నందు పి.శ్రీవల్లి, అండర్ 13 బి.దివ్య 2 గోల్డ్ మెడల్స్ అలాగే టి.పుణ్యశ్రీ, వి.వర్షిత లు 2 సిల్వర్ మెడల్ లు సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థినిలను,కరాటే మాస్టర్ రామకృష్ణను ప్రిన్సిపాల్ మైథిలి,వైస్ ప్రిన్సిపాల్ రమేష్,పి.పి.ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల రమణ అభిన ందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

## సేవా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**-తేల్లాకుల సందీప్ శైలజ**

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**



సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములై వారికి చేతనేనంత చేయుత అందించి ఆపదలో ఉన్న వారిని ఆదుకో వడం, పేద విద్యా ర్థులకు ఆర్థిక చేయూతను అందిం చడం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెల్లాకుల సందీప్ శైలజ దంపతులు అన్నారు. ఆదివారం వారి కూతురు పాన్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమంలో పాల్గొన్న తేల్లాకుల సందీప్ శైలజ దంపతులు మాట్లాడుతూ మనం సంపాదించిన దానిలో మన స్థాయికి తగ్గ విధంగా చేతనైనంత ఆర్థిక సాయం ఆపదలో ఉన్న వారికి అందించి ఆర్థిక చేయూత అందించాలని అది మనకు ఎంతో సంతృప్తినందిస్తుందని, అదేవిధంగా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలి అని వారు తెలిపారు.కూతురు పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు చేయూతను అందించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు.

## చిమ్మపుడి గ్రామంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

జనవరి 21 రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మలీదు జగన్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జోనెబోయిన పాపయ్య, ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన అల్లం వీరయ్య, యస్.కే. మధార్, నీలం నాగేశ్వరరావు, నిషాకర్ రెడ్డి, నీలం వీరబాబు, తూము నాగరాజు, కాంపాటి శ్రీనుతో సహా ఇరవై కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మారం కరుణాకర్ రెడ్డి, పుల్లయ్య, వెంకటరెడ్డి, నర్సిరెడ్డి, నీలం రమేష్, యస్ కే. బిక్కు, తోట మల్లిఖార్జున్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మట్ట రాగమయి దంపతులను సన్మానించిన పే బ్యాక్ సొసైటీ సభ్యులు



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

జనవరి 21 ఖమ్మం నగరం ఖమ్మం ఐడిఓ సి కలెక్టరేట్ లో సత్తు పల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, మంత్రి పొంగులేటి ని మర్యా ద పూర్వకంగా కలవడం జరిగింది. "పే బ్యాక్ టు సొసైటీ" తరపున సన్మానించి డా.బిఆర్ అంబేద్కర్ మేమేంటో అందజేశారు ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ్ రావు, డా ఎస్.వెంకటేశ్వర్లు, కే యు వరంగల్, చింతమాల నాగేశ్వరావు డిఈ, రాధాకృష్ణ, రవీందర్ అంబేద్కర్ ఆశయాలను విజ్ఞాన కే%శీ%ద్రాలను నియోజకవర్గంలో నిర్మించి నిరుద్యోగ పేద యువతకు అవకాశాలు కల్పించి ఆదర్శ ఎమ్ ఎల్ ఏ గా నిలవాలని కోరినారు. వారు సానుకూలంగా అదే మా మొదటి లక్ష్యం తో పాటు వైద్యం లోను పేదలకు అందరికి అందేలా చేస్తామని తెలియజేశారు.

## "జన్యు"పరమైన ఆరోగ్య సమస్యల్ని నిర్లక్ష్యం చేయవద్దు

**-ప్రముఖ వైద్యులు చీకటి భారవి. బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు**



**వైరా సూర్యమేజర్ న్యూస్ః-**

జన్యు పరమైన ఆరోగ్య సమస్యల్ని నిర్లక్ష్యం చేయవద్దు అని ప్రముఖ వైద్యులు చీకటి భారవి బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.ఆదివారం వైరా సిపిఎం కార్యాలయం లో జరిగినబోడేపూడి వైద్య శిబిరం విజయవంతం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ భారవి.బొంతు రాంబాబు. మాట్లాడుతూ వారసత్వంగా వచ్చే జబ్బులు తగిన అవగాహన తో జాగ్రత్తలు తీసుకుంటే వాటిని రాకుండా అడ్డుకొ నేందుకు అవ కాశం ఉంటుంది అన్నారు, మనిషి ఎదురుకొంటున ఒత్తిడి అనేక జబ్బులుకు కారణమవుతున్నాయి అని అన్నారు, ఒత్తిడి నుంచి మనిషి బయట పడాల్సిన అవసరం ఉందని అన్నారు, డాక్టర్లు నవ్య, జట్ల రంగారావు,పిల్లలు మర్రి సుబ్బారావు ప్రజలకు వైద్య సేవలు అందించారు ఈ కార్యక్రమంలో వైరా మాజీ ఎంపిపి బొంతు సమత, తోట నాగేశ్వరరావు, మాదినేని రజినీ, గుడిమెట్ల మోహన్ రావు, అనుమోలు రామారావు, మల్లెంపాటి ప్రసాద్, శీలం, శ్రీనివాసరెడ్డి, పాసంగులపాటి చలపతిరావు, కంభంపాటి సత్యనారాయణ పూనాటి సూరయ్య, మాదినేని ఉదయ్ పాల్గొన్నారు.

## స్టిక్‌గా డ్రంక్ అండ్ డ్రైవ్

**- నంబర్ ప్లేట్లు లేకున్నా, తాగి డ్రైవింగ్ చేసిన శిక్ష తప్పదు, -ఎస్.ఐ కుష కుమార్**

**సూర్యమేజర్ న్యూస్ః-**



వాహనాలకి నెంబర్ ప్లేట్లు లేకున్నా, తాగి వాహనాలు నడిపినా ఉపేక్షి ంచమని ,కఠినంగా శిక్షిస్తామని ఇక నుండి స్ట్రిక్ట్ గా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు ఉంటా యన్నారు.ఆదివారం పట్టణంలో ఎస్.ఐ కుష కుమార్ ఆద్వర్యంలో ద్విచక్ర వాహనాల తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనాల డాక్యుమెంట్స్ ,నంబర్ ప్లేట్ సరిగా లేని వహానాలను స్టేషన్‌కు తరలి ంచారు. తాగి వాహనం నడిపిన, రాంగ్ పార్కింగ్ చేసిన ,రాంగ్ రూట్ లో వచ్చిన ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని ఎస్ఐ కుష కుమార్ వాహనదారులను హెచ్చరించారు.ఆదివారం పలు వాహనా లకి జరిమానాలు విధించారు..తనిఖీ చేసిన వారిలో పోలీస్ సిబ్బంది ఎంవిసత్యనారాయణ, నరేష్, శ్రీనివాస్, కరుణాకర్ తదితరులున్నారు.

## వైరాలో లెనిన్ శతజయంతి వేడుకలు

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**



లెనిన్ స్ఫూర్తితో సోషల్జాన్ని ముందు తెలుసుకు పోవాలి. సి వై పుల్లయ్య పిలుపు ప్రపంచ పీడిత ప్రజలపై జరుగుతున్న దోపిడీ విధానాలను నిర్మూలించడానికి సోషలిజాన్ని పోరాడే శక్తులకు ఆయుధంగా మార్క్శిష్ట బహు పద్యాలు లెనిన్ శత వర్ధంతిని వైరాలో ఆదివారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. లెనిన్ చిత్రపటానికి హాజరైన కార్యకర్తలు పుష్పగుచ్చాలుంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు వై పుల్లయ్య మాట్లాడుతూ, లెనిన్ రష్యాలో పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చి సోషల్జారిని సాధించడంలో ఘనమైన పాత్ర నిర్వహించాడని అన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా అనేక సిద్ధాంత గ్రంథాలను రచించారని, వివిధ ప్రజలకు అవి స్ఫూర్తిగా నిలిచాయని అన్నారు. మార్క్సిజన్ ఆవవలసిన విధానాన్ని భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు అన్వహిం చుకొని సోషలిజాన్ని విజయవంతం చేయుటకు విప్లవ కారులు ఐక్యం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి కె అర్జున్ రావు డివిజన్ నాయకులు ఎలదండి బాబు,డి శిరీషా. లక్ష్మణ్. సొములు. శ్రీను, దర్గయ్య, రమేష్, శ్రీను, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో ఉంది 21 పీహెచ్ మాట్లాడుతున్న దృశ్యం

**-లెనిన్ మార్గం సదా అనుసరణీయం**

**-అన్ని సమస్యలకు కమ్యూనిజమే పరిష్కార మార్గం**

**-లెనిన్ శత వర్ధంతి సభలో బాగం**



**ఖమ్మం సూర్య ప్రతినిధి:**

లెనిన్ మార్గం ప్రపంచ మానవాళికి సదా అనుసరణీయమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలన్నింటికి పరిష్కార మార్గం చూపగలిగేది కమ్యూనిజం మాత్రమే అన్నారు. లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో లెనిన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్ని జానిమియా అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో బాగం మాట్లాడుతూ 1870లో జన్మించిన లెనిన్ ప్రపంచ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నూతన మార్గన్వేషణ చేశారన్నారు. ఒక పరిష్కార మార్గాన్ని చూపిన లెనిన్ ప్రపంచ పరిధిలో మరిచిపోలేని మహోన్నత వ్యక్తి అన్నారు. పెట్టుబడిదారి సమాజం యొక్క తీరు తెన్నులు దాని పతనాన్ని గురించి వందేళ్ల క్రితమే లెనిన్ వివరించారని ఆయన తెలిపారు. వర్గ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. పెట్టుబడిదారి సమాజ అంచ దశను ప్రస్తుతం దేశంలో చూస్తున్నామని అవినీతి దేశంలో తారా స్థాయికి చేరిందని ప్రజాస్వామ్య లౌకిక సూత్రాలకు తూట్లు పొడిచే రీతిలో బిజెపి వ్యవహరిస్తుందన్నారు. రాముని పేరుతో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకుని అధికారాన్ని చేజిక్కించుకునేందుకు ప్రయత్నిస్తుందని హేమంతరావు ఆరోపించారు. రామ జపం కంటే బిజెపి, ఆర్ఎస్ఎస్ వాటి అనుబంధ సంఘాల మోడీ భజన ఎక్కువగా సాగుతుందని ఆయన తెలిపారు. మతం పేర కులం పేర విభజన తీసుకు రావడం ద్వారా రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని దీనిని ప్రజలు గ్రహించాలన్నారు. లెనిన్ చెప్పినట్లుగా ప్రజలను దగా చేసి పాలకులు స్వార్ధపర శక్తులతో చేతులు కలిపి పాలన సాగిస్తున్నారని ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా సాగాల్సిన పాలన అధికార పరిరక్షణ లక్ష్యంగా సాగుతుందని ఆయన తెలిపారు. లెనిన్ మరణించి వందేళ్లు గడచినా ఆయన పేరు నేటికీ ఒక చోదక శక్తిగా పని చేస్తులదన్నారు. ప్రజా పోరాటాలు పార్టీ విస్తరణ, ఐలోపేతం లక్ష్యంగా పనిచేయడమే లెనిన్కు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, మేకల శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు తాటి నిర్మల, గాదె లక్ష్మి నారాయణ, ఇటికాల రామకృష్ణ, బోడా వీరన్న, పూర్ణ, నూనె శశిధర్, సైదా, చానా తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మనిషి విలువను విస్తరింప చేసేది లయనిజం

**-అయోధ్య నిర్మాణం చారిత్రాత్మకమైనది: బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్**

**వైరాసూర్యమేజర్ న్యూస్::-**



సమాజంలో మనిషి విలువను విస్తరింప చేసేది ఖ్యాతిని పెంచేది లయనిజమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ అన్నారు. ఆదివారం ఇవి రమేష్ మాట్లాడుతూ సోమవారం నాడు జరిగే అయోధ్య శ్రీ రామాలయం ప్రాణ ప్రతిష్ట మహోత్సవం చారిత్రాత్మకమైన ఘట్ట మని, చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే అంశ మని అన్నారు.

దశాబ్దాల కల నెరవేరుతుందని ఈ కళ నెరవేరే సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తో పాటు ప్రజలందరికీ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు .నన్ను సమాజంలో గర్వించే విధంగా ఒక ఉన్నత స్థానాన్ని లయన్స్ క్లబ్ లయనిజం నిలబెట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమంతో భాగస్వా ములు కావాలన్నారు. అయోధ్య ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున జైశ్రీరామ్ అని ముద్రించిన జెండాలను పంపిణీ చేయడంతో పాటు ప్రతి ఊరిలో గోడపత్రికలను అంటిం చారు అంటించడం జరిగిందని తెలిపారు. సోమవారం ప్రతి ఇంటి మీద శ్రీరాముని జెండా ఎగరవేయాలని శ్రీరాముని రక్ష పొందాలని ప్రతి ఒక్కరూ శ్రీరాముని పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని టీవీలు ద్వారా తొలగించాలని దీపారాధన చేయాలని ఇవి రమేష్ అన్నారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో గోల్డ్ మెడల్స్ సాధించిన టేకులపల్లి గురుకుల విద్యార్థినిలు







**ఖమ్మం,జనవరి 21**

ఖమ్మం జిల్లా మధిరలో స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్ షిప్ వీరన్న కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో ఖమ్మం టేకులపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశా లకు చెందిన విద్యార్థినులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి అండర్ 14 నందు పి.శ్రీవల్లి,అండర్ 13 బి.దివ్య 2 గోల్డ్ మెడల్స్ అలాగే టి.పుణ్య శి.వి. వర్షిత లు2 సిల్వర్ మెడల్ లు సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థినిలను,కరాటే మాస్టర్ రామకృష్ణను ప్రిన్సిపాల్ మైథిలి,వైస్ ప్రిన్సిపాల్ రమేష్,పి.పి.ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల రమణ అభిన ందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు...

# బాలరాముడి ప్రాణప్రతిష్ఠకు మద్దతుగా బైక్ ర్యాలీ

**ఖమ్మం సూర్యా ప్రతినిధి**





సోమవారం అయోధ్య లో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ఖమ్మంలో ఆదివారం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండు దగ్గర ప్రాంతంలో ఉన్న ఎన్ఎస్పి రామాల యం దగ్గర నుండి రామభక్తులు , విశ్వహిందూ పరిషత్ , వేంకటేశ్వర, కృష్ణ అన్ని భక్త బృందాల తో ఖమ్మం నగరం మొత్తం కూడా రామనామంతో మారుమోగుతూ భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు . ఈ బైక్ ర్యాలీ ఎన్ఎస్పి రామాలయం బస్టాండ్ , రాపర్తి నగర్ సెంటర్ , జండల సెంటర్ , సాయిబాబా టెంపుల్ , ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ , మయూరి సెంటర్ , వినోద్ మహల్ , ఓల్డ్ క్లబ్ రోడ్ , రైల్వే స్టేషన్ , పాత మున్సిపాలిటీ ఆఫీస్ , జీవి మాల్ , ప్రభాస్ టాకీస్ సెంటర్ , విజయలక్ష్మి హాస్పిటల్ , గాంధీ పార్క్ , ముత్యాలమ్మ గుడి , అబ్దుల్ కలాం సెంటర్ , బోనకల్ క్రాస్ రోడ్ , చెరువు బజార్ , ఆంజనేయస్వామి , మమతా రోడ్ , ఇందిరానగర్ సెంటర్ , డిస్ట్రిక్ట్ కోర్ట్ , ఇల్లందు క్రాస్ రోడ్ , జల ఆంజనేయ స్వామి టెంపుల్ , జడ్పీ సెంటర్ , ఓల్డ్ ఎల్ఐసి ఆఫీస్ , రేవతి సెంటర్ , నరసింహస్వామి గుడి , సరిత క్లినిక్ సెంటర్ , గటయ్య సెంటర్ , ఏసీపీ ఆఫీస్ , ఎస్సార్ %డ% బిజిఎన్ఆర్ కాలేజీ , ఇల్లెందు రోడ్ , ఎన్టీఆర్ సర్కిల్ , ఆర్టిఓ ఆఫీస్ , ఎన్ఎస్పి రామాలయం వరకు కొనసాగింది . ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి ముదుపు రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా కార్యదర్శి బొడ్డు కృష్ణ, ఖమ్మం విభాగ్ కార్యదర్శి బాలాజీ,బజరంగ్దళ్ సంయోజక్ కొత్త పల్లి భానుతేజ్, పసుమర్తి రవి,బొడ్డు కృష్ణ మోహన్,మండలపు రామారావు, చంద్రశేఖర్, విహెచ్ పి ఖమ్మం జిల్లా కార్యాధ్యక్షులు నేరెళ్ల శ్రీ నివాస్, మరియు ఆత్మీయ హిందూ బంధువులు , యువకులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ శోభాయాత్రను విజయవంతం చేశారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**తిరుమలాయపాలెం**

**సూర్య మేజర్ న్యూస్**



:

మండల పరిధిలోని దమ్మాయి గూడెం గ్రామానికి చెందిన వీరదాస్ శ్రీను ఇట ీవల రోడ్డు ప్రమా దంలో మరణించిన విషయం విధితమే. విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు ఆదివారం కుటుంబాన్ని పరామర్శించి 23500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# ఎంపీ రవిచంద్రతో కేఏ పాల్ భేటీ



**హైదరాబాద్, జనవరి, 21:**

రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తో.. ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఆదివారం రాత్రి హైదరాబాద్ బంజారాహిల్స్ లోని ఎంపీ రవిచంద్ర నివాసానికి విచ్చేసిన కేఏ పాల్.. ఆయనతో సుమారు గంట పాటు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెలుగు రాష్ట్రాల్లో కాపుల స్థితిగతులు.. రాజకీయ చైతన్యం.. కాపుల ఓటు బ్యాంకు.. ఐక్యత.. రాబోయే ఏపీ ఎన్నికల్లో కాపులు తీసుకోవాల్సిన నిర్ణయాధికారం తదితర అంశాలు వీరి మధ్య చర్చ కు వచ్చాయి.

# లెనిన్ పోరాట స్ఫూర్తి, తెగింపు ప్రపంచానికి ఆదర్శం

**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– లెనిన్ అందించిన పోరాట స్ఫూర్తి, తెగింపు ప్రపంచానికి, నేటితరం కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా పేర్కొన్నారు. ప్రపంచ కమ్యూనిస్టు యోధుడు మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, సోషలిస్టు రాజ్య నిర్మాత లెనిన్ శత వర్ధంతిని సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. లెనిన్ చిత్రపఠానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నూరేళ్ళ కిందట అస్తమించిన లెనిన్ మార్క్స సిద్ధాంతాన్ని మరింత అధునీకరించడమేకాక అమలు చేసి తొలి విప్లవం తీసుకువచ్చిన ధీశాలి అని, మార్క్స, ఏంగిల్స్ బోధనలను తన కాలానికి అనుగుణంగా సంపన్నం చేయడమేకాక ప్రపంచపు తొలి సామ్యవాద దుర్గంగా సోవియట్ యూనియన్ను స్థాపించిన వ్యూహకర్త, మహోన్నత వ్యక్తి లెనిన్ అని కొనియాడారు. బహుముఖ ప్రజ్ఞ, అపార అధ్యయనం, నిశితమైన సైద్ధాంతిక రచనలు అయన సొంతమని, ప్రజలకే అధికారం అందించడం, వారితో మమేకం కావడం లెనిన్ ప్రధాన సూత్రంగా పాటించి విజయం సాధించాడన్నారు. అవకాశవాద పోకడలపై పోరాటం, ఆశయాల పట్ల అవగాహన, ఆచరణలో అప్రమత్తత లెనిన్ మార్గమని పేర్కొన్నారు. దోపిడి రాజ్యాలకు ప్రత్యామ్నాయంగా శ్రామిక రాజ్యానికి అంకురార్పణ చేసిన అనితర సాధ్యుడు, మార్క్సిస్టు సిద్ధాంత సారాన్ని, చరిత్ర గమనాన్ని సవ్యంగా అర్థం చేసుకొని ఖచ్చితమైన సైద్ధాంతిక రాజకీయ వ్యూహాలను అనుసరించగలిగిన అగ్రగన్యుడు లెనిన్ అని అన్నారు. పేద, కార్మిక, కర్షకులకోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడిన నాటి అమరుల ఆశయాల స్ఫూర్తతో కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న ప్రస్తుత పాలకులపై పోరాటాలు ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు దమ్మాలపాటి శేషయ్య, మాతంగి లింగయ్య, అన్నెం లక్ష్మీనారాయణ, జాహెద్, రాము, లింగేశ్, బాజోజు రవి, జె శ్రీను, రాజనీకుమార్ పాల్గొన్నారు.

# వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యా నిలయంలో దుస్తుల పంపిణీ

**-ప్రతి మనిషికి దానం చేసే గుణముండాలి...**

**- సిఐ రాజగోపాల్.**

**-శ్రీనివాస వస్త్రాలయం ఆద్వర్యంలో రూ. 5 లక్షల దుస్తుల పంపిణీ.**





చర్ల, సూర్య ( మేజర్ న్యూస్)– పేదలకు సహాయచేయాలంటే గొప్ప గుణం ఉండాలని అది శ్రీనివాస వస్త్రాలయం యజమాని మోరిశెట్టి భవాణీప్రసాద్ కు ఉన్నదని చర్ల సిఐ బి రాజగోపాల్ అన్నారు. ఆదివారం చర్లలోని వనవాసీ కళ్యాణపరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని గిరిజనులకు దుస్తులను అందచేసారు. కొత్తగూడెం శ్రీనివాస వస్త్రాలయం యజమాని మొరిశెట్టి భవాణీ ప్రసాద్ ఆయన తల్లి తండ్రులు మొరిశెట్టి పూర్ణచంద్రరావు, సుధల జ్ఞాపకార్ధం రూ. 5 లక్షల విలువ చేసే నూతన దుస్తులను చర్ల మండలంలోని రాళ్లాపురం, తిమ్మిగూడెం, దుమ్ముగూడెం మండలం ములకనాపల్లి గ్రామాలకు చెందిన 500 మంది గిరిజనులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిదిగా హాజరయిన సిఐ రాజగోపాల్ మాట్లాడుతూ మొరిశెట్టి భవాణీ ప్రసాద్ ను తాను ఎన్నోమార్లు చూసానని ఇటువంటి గొప్ప మనస్సును ఆయనకు అందచేసిన భగవంతుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడి గిరిజనులపై మక్కువతో కరోనా సమయంలో రూ. 2 లక్షల విలువ చేసే దుస్తులను అంచేసారని, వారు అందచేసిన 10 కుట్టు మినన్ల ద్వారా కుట్టుశిక్షణ నేర్చుకొని అనేక మంది ఉపాది పొందుతున్నారని ప్రశంసించారు. ఇకపై కూడా ఆయన ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టి పేదలకు అండగా ఉండాలన్నారు. భవాణీ ప్రసాద్ మాట్లాడుతూ తమ సంస్ధ ద్వారా జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం వహిస్తున్నామని, ఇక్కడి గిరిజనులపై ఉన్న ప్రేమతో వనవాసీ కళ్యాణ పరిషత్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.



రానున్న రోజులలో చర్ల మండలంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామను వెల్లడించారు. కార్యక్రమంలో వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత సహ కార్యదర్శి షహమీర్ శ్రీనివాస్, కొత్తగూడెం వాసవీ క్లబ్ అద్యక్షులు గుబ్బా శ్యామ్ సుందర్, వనితా హరీష్ శర్మ, బార్గవి, బి వి ఎస్ ఎల్ నర్సింహారావు, పెద్దాడ ఆశాలత, కోరం సూర్యనారాయణ, తాటి పాపారావు, జవ్వాది మురళీకృష్ణ, గోగికార్ రాం లక్షణ్, గొంది శోభన్, బందా స్వరూప, పాశికంటి శ్రీదేవి, సున్నం రాజేష్ పాల్గొన్నారు.

# లెనిన్ శత వర్ధంతి సభలో నివాళులర్పించిన సిపిఎం నాయకులు



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్న్యూస్) – లెనిన్ శత వర్ధంతి సందర్భంగా సీపీఎం పార్టీ అధ్వర్యంలో ఆదివారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మార్క్సిజం, లేనినిజం సిద్ధాంతంపై స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ మార్క్సిజాన్ని రష్యా దేశ పరిస్థితులకు అన్వయించి శ్రామిక కర్షక వర్గాలను ఐక్య పర్చి రష్యా విప్లవం జయప్రదం గావించారని కొనియాడారు. 1871 ప్యారిస్,1905రష్యా విప్లవ గుణ పాఠాల ను తీసుకొని సామ్రాజ్యవాద శృంఖలాలు బద్దలు కొట్టారని, ఆకలి, పేదరికం, మతం, జాతి, వర్ణ అసమానతలు లేని దోపిడీ రహిత సోషలిస్టు విప్లవాన్ని రష్యా విప్లవం 1917 జయప్రదం అయ్యాక చైనా, క్యూబా, వియత్నాం లాంటి అనేక కమ్యూనిస్టు దేశాలు వెలిశాయి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలెటి కిరణ్కుమార్, మన్యం మోహన్రావు, తాళ్లూరి కృష్ణ, కూకట్ల శంకర్, వాసం రాము, ఆర్ బీజేరాజు, విజయకుమార్, మహమూద్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమావేశాన్ని విజయవంతం చేయండి



బూర్గంపాడు, సూర్య (మేజర్న్యూస్) – తెలంగాణ రాష్ట్ర సాధనానికి మలిదశ ఉద్యమంలో పాల్గొన్న మండల ఉద్యమకారులు మంగళవారం 9 గంటలకు జరిగే సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని మండల ఉద్యమకారుల అధ్యక్షులు భాగి వెంకట్రావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనానికి మండలంలో అనేక మంది ఉద్యమకారులు పాల్గొన్నారు. ప్రభుత్వం వారిని గుర్తించి ఆదుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించడంలో ఉద్యమకారుల పాత్ర కీలకం కావడంతోనే రాష్ట్ర ఏర్పాటు జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం ధర్నాలు రాస్తారోకోలు పాదయాత్రలు అనేక కార్యక్రమాలు గతంలో నిర్వహించామని గుర్తు చేశారు.అంతేకాకుండా కొంతమంది పై కేసులు కూడా నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నో ఇబ్బందులు పడుతూ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న వారిని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశానికి ఉద్యమంలో పాల్గొన్న వారు వారి వద్ద 2013 సంవత్సరానికి ముందు ఉద్యమంలో పాల్గొన్న పేపర్ కటింగులతో పాటు ఏమైనా ఆధారాలు ఉన్నట్లయితే తీసుకొని వాటితో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావాలని తెలిపారు.

# ప్రపంచంలో మొట్టమొదటి సోషలిస్టు విప్లవ నిర్మాత లెనిన్

**– లెనిన్ శతవర్థంతి సభలో రాజకీయ విశ్లేషకులు ఐవి రమణారావు.**

**– లెనిన్ చిత్రపటానికి నివాళులర్పించిన పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

కొత్తగూడెం, సూర్య (మేజర్న్యూస్) – లెనిన్ నాయకత్వంలో జరిగిన రష్యా విప్లవం ప్రపంచ చరిత్రపై ప్రభావం.... అనేక విముక్తి పోరాటాలకు స్ఫూర్తి..... ప్రపంచ గమనానికి సోషలిజమే ప్రత్యామ్నాయం....అక్టోబర్ విప్లవం కార్మిక కర్షక ఐక్యత పునాదిపై నిర్మించబడింది. ఈ కార్మిక, కర్షక ఐక్యత ఆధారంగానే తర్వాతి కాలంలో వలసవాదానికి, అర్థవలస వాదానికి వ్యతిరేకంగా సమీకరణలు జరిగాయి... అక్టోబర్ విప్లవం అడుగుజాడల్లోనే మూడు దశాబ్దాల తర్వాత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో అత్యంత ప్రభావవంతమైన చైనా విప్లవం నడిచింది, వియాత్నం, కొరియాలలో విప్లవాలు వీటిని అనుసరించే జరిగాయి. సాదాసీదా జీవితం, నిజాయితీ, నిరాడంబరత, కార్మికవర్గం పట్ల అచంచలమైన విశ్వాసం, పని పట్ల అంకితభావం, నిర్దిష్ట పరిస్థితులకు మార్క్సిజాన్ని అన్వయిస్తూ పనిచేయడం.... లెనిన్ నుండి నేటి తరం పుణికిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏజే రమేష్, లిక్కి బాలరాజు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్, రేపాకులు శ్రీనివాస్, దొడ్డా రవి,వీర్ల రమేష్,అబ్దుల్ నబీ,దొడ్డా లక్ష్మీనారాయణ, భూక్యా రమేష్, పార్టీ మండల కార్యదర్శులు మోరంపూడి శ్రీనివాసరావు,యూ నాగేశ్వరరావు, యాసా నరేష్,ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



# త్రివేణిలో మోటివేషన్ ప్రోగ్రామ్



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – పట్టణాపరిధిలోని కమ్మసత్రంలో 2023-24 బ్యాచ్‌కు చెందిన 10 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు మోటివేటర్గా ప్రఖ్యాత వ్యక్తిత్వ వికాస నిపుణులు, మూడు సార్లు గిన్నిస్బుక్ రికార్డ్ విజేత డా॥ వంగీపురం శ్రీనాధచారి పాల్గొని పిల్లలకు జీవితంలో సాధించాల్సిన విజయాలను ఎలా సాధించాలో మెలకువలు తెల్పుతూ వివిధ రకాల వారి జీవత చరిత్రలను ఉదహరిస్తూ తెలిపినారు అదేవిధంగా విజయం అనేది కష్టం, శ్రమ, ఓర్పు, నేర్పు, అవకాశం అందిపుచ్చుకోవడం అనే చర్యల ద్వారా, విషయ అవగాహన పెంచుకోవడం మూలంగా వస్తుందని తెలియజేసినారు. అనంతరం గతసంవత్సరము 2022-23 లో 10/10 జి.పి.ఎ. సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రివేణి – కృష్ణవేణి విధ్యాసంస్థల అధినేతలు గొల్లపూడి జగదీష్, మా చవరపు కోటేశ్వరరావు, డా॥ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, పాఠశాల సి.ఎ.సి నటరాజ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వై.వి.సురేష్, శ్రీనివాస్సింగ్, రామ్మూర్తి, మంజుల, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలలో గెలుపొందినవారికిబహుమతులందించిన.



## వైరాఎమ్మెల్యే రాందాస్ నాయక్.

వైరాసూర్యమేజర్ న్యూస్ః వైరాలో శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం సమీపంలో నిర్వహించినటువంటి సంక్రాంతి సందర్భంగా రాజీవ్ గాంధీ క్రికెట్ అసోసియేషన్లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఆదివారము గెలిచిన వారికి బహుమతులు అందజేసిన వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్. మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్.బొర్రా రాజశేఖర్. దార్నారాజశేఖర్ . పోదెల హరినాథ్ చెరుకూరి కిరణ్. దొడ్డ పుల్లయ్య. గంగారావు. మెట్టపల్లి నాగి. 20వ వార్డు కౌన్సిలర్ లక్ష్మిబాయ్. పార్టీ ప్రముఖ నాయకులు పాల్గొని బహుమతులుఅందజేశారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో రథయాత్ర విజయవంతం చేయండి

### – క్లబ్ అధ్యక్షులు సతీష్ పుల్లూరు



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – వాసవి క్లబ్ 2024 ఇల్లందు క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు స్థానిక గాంధీ చౌక్ నందు ఉన్నటువంటి శ్రీఉమా గణపతి శివాలయం నుండి శ్రీ సీతారాముల వారి గొప్ప రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వాసవి క్లబ్ అధ్యక్షుడు పుల్లూరి సతీష్ ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్య నగరంలో శ్రీ రాములవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవంను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా అనేక రకాలైన భక్తి సంబంధించిన కార్యక్రమాలను ప్రజలు శ్రీకారం చుట్టారని అందులో భాగంగా వాసవి క్లబ్ కమిటీ సభ్యులచే శ్రీ ఉమా గణపతి దేవాలయంలో ఉదయం 5 గంటల నుండి వివిధ రకాల పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. అంతేకాకుండా రథయాత్ర ముగిసిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ బృహత్ కార్యక్రమంలో పట్టణ ప్రజలందరూ పాల్గొని శ్రీరామచంద్రుల వారి రథయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి యెలుగూరి మధుబాబు, కోశాధికారి సైఫా రాజశేఖర్, కమిటీ సభ్యులు శంకర్, సురేష్, కండె రమేష్, వ్యామసాని జనార్దన్ రావు, అర్వపల్లి రాధాకృష్ణ, తాటిపల్లి సుబ్బారావు, బోనగిరి రమేష్, కండె శ్రీనివాస్, వ్యామసాని రవి, గౌరిశెట్టి పురుషోత్తం, చందా నాని తదితరులు పాల్గొనున్నారు.

# స్థానిక సిహెచ్‌సిలో క్రిటికల్ ఆపరేషన్ సక్సెస్



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) – మండల కేంద్రం అశ్వారావుపేటలో గల కమ్యునిటి హెల్త్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన క్రిటికల్ ఆపరేషన్ విజయవంతం అయింది. వివరాలు ఇలా ఉన్నాయి. అశ్వారావుపేట మండలం జిమ్మిగూడెం గ్రామానికి చెందిన కృషవేణి తన రెండవ కాన్పు కోసం స్థానిక సామాజిక ఆసుపత్రికి వచ్చింది. మొదటి కాన్పు సాదారణ కాన్పు అవ్వడంతో సాధారణ కాన్పు కోసం వైద్యులు వేచి చూసారు. కానీ గైనికాలజిస్ట్ డాక్టర్ రాధ, రుక్మిణి, కృషవేణిలు పరీక్షించగా కడుపులో బిడ్డ అడ్డం తిరగటం, మెడలో పేగులు వేసుకొని ఉండటం, బిడ్డ ఉమ్మ నీరు తాగడం, బిడ్డ చుట్టూ సంచికి రంధ్రాలు ఉండటం గమనించి వెంటనే ఆపరేషన్ చేసి బిడ్డను బయటకు తీయాలని కృష్ణవేణి బంధువులకు చెప్పి ఇది క్రిటికల్ ఆపరేషన్ అని చెప్పి ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయ కుమార్ నేతృత్వంలో మత్తు డాక్టర్ ప్రసాద్‌ని పిలిపించి కృష్ణవేణికి ఆపరేషన్ చేసి బిడ్డను బయటకు తీశారు. తల్లి బిడ్డ క్షేమంగా వున్నారు అని మెడికల్ సూపరింటెండెంట్ చెప్పారు. పుట్టిన బిడ్డ 3.3కిలోలుగా ఉన్నట్లు వైదులు తెలిపారు. ఇలాంటి రిస్క్‌తో కూడుకున్న ఆపరేషన్‌లు చేసి బిడ్డని బయటికి తీసినందుకు మెడికల్ సూపరింటెండెంట్ విజయ్‌కుమార్ సిబ్బందిని అభినంధించారు. అలాగే ప్రతి మంగళవారం, శుక్రవారం ఆసుపత్రి లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు, పెద్ద ఆపరేషన్‌లు, గర్భసంచికి సంబంధించిన ఆపరేషన్‌లు జరుగుతాయని మెడికల్ సూపరింటెండెంట్ చెప్పారు. ఈ అవకాశాన్ని అశ్వారావుపేట చుట్టూ ప్రక్క జనాలు వినియగించుకోవాలన్నారు. ఈ ఆపరేషన్‌లో గైనికాలజిస్ట్ రాధ రుక్మిణి, మత్తు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ కృష్ణ కాంత్, సీనియర్ స్టాఫ్ నర్స్‌లు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మత సామ్రస్యాన్ని చాటిన మాజీ సర్పంచ్

### షేక్ కరిముల్లా



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... మనుషులంతా ఒక్కటే.. సర్వమత సారాంశం ఒకటే... అన్ని మతాలు సమానమే... భారతదేశంలో హిందూ ముస్లిం భాయ్ భాయ్... అని నిరూపించారు ఏరుగట్ల మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ కరిముల్లా. పెనుబల్లి మండలం రామచంద్రపురం గ్రామంలో ఏరుగట్ల మాజీ సర్పంచ్ షేక్ కరిముల్లా ఆధ్వర్యంలో అయోధ్య నుండి వచ్చిన రామ మందిర నిర్మాణ అక్షంతలను గ్రామంలో ఇంటింటికి సమర్పించారు. స్వయంగా అక్షింతల కలశాన్ని శిరస్సుకు ఎత్తుకొని రామనామ స్మరణతో రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి వేదమంత్రాలతో గ్రామస్తులతో కలిసి తలంబ్రాలను భక్తిశ్రద్ధలతో ఊరేగిస్తూ మత సామరస్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంతో మతసామరస్యాన్ని చాటిన షేక్ కరీముల్లాను శ్రీరామ ఆలయ కమిటీ సభ్యులను పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, రామచంద్రపురం రామాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పుల్లయ్యబాబు మనవరాలిని ఆశీర్వదించిన మాజీ యంఎల్ఏ



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – బిఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు కోటగిరి పుల్లయ్యబాబు మనవరాలు పుట్టినరోజు వేడుకలు మండల పరిధిలోని గట్టుగూడెం గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని పుట్టినరోజు జరుపుకుంటున్న చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ క్రమంలోనే వేడుకలలో పాల్గొన్న అతిధులను పేరు పేరునా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో కోపరేటివ్ అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, అబ్దుల్ జిన్నా తదితరులు పాల్గొన్నారు.

## 1978 బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – పాల్వంచ పట్టణ శివారు ఆనందాపురం హిల్ వ్యూ రిసార్ట్స్‌లో 1978 సంవత్సరం 10వ తరగతి, 1980 ప్రభుత్వ జూనియర్ కాలేజిలో ఇంటర్ చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. నాటి పాతజ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అభిమానంతో పలకరించుకున్నారు. కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఆటలు ఆడి, పాటలు పాడి కామెడీ స్కిట్స్‌లో అందరూ పాల్గొన్నారు. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణం, తదితర ప్రాంతాలనుంచి దాదాపు 80మంది కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వ భాస్కర్, యాకుబ్ పాషా, సుభాని, రమేష్, సుందర్ రాజన్, ఉషా రాణి, రుక్మిణి, లోరా, రమేష్, సుందర్ రాజన్, ఇంటూరి, తదితరులు పాల్గొన్నారు.



# నేడు అయోధ్యలో బాలరాముడి ప్రాతిష్ఠను పండుగలా నిర్వహించుకోవాలి

– విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు దారా రమేష్



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఐదు శతాబ్దాల కల సాకారం అవుతున్న, శుభవేళ సోమవారం అయోధ్యలో జరిగే బాల రాముడి ప్రాణ ప్రతిష్టను ఒక పండుగలా జరుపుకోవాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు దారా రమేష్, పట్టణ అధ్యక్షులు వందనపు శ్రీధర్, విశ్వనాథ్ శర్మ, గడదేశి వెంకన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాల రాముడి ప్రతిష్టను పురస్కరించుకొని ప్రజలు ఉదయం లేచి, ఇంటి ముందు కల్లాపి చల్లి, సంక్రాంతి పండుగ లాగా ముగ్గులు వేసి, స్నానదికాలు పూర్తిచేసుకుని, దేవుడిని మందిరంలో శ్రీరామ రామ రమేతి , సహస్ర నామ తతుల్యం రామనామ వరాననే, జపిస్తూ, పూర్తిగా ఆధ్యాత్మిక చింతలో గడపాలని, సాయంత్రం, మీ ఇంటిముందు 5 దీపాలు వెలిగించి తర్వాత, రెండు మీ దేవుడి మందిరంలో, ఒకటి తులసి చెట్టు దగ్గర, వెలిగించాలని పేర్కొన్నారు.

# స్పోర్ట్స్ డ్రెస్ మేటిరియల్ పంపిణి చేసిన జియం ఆనంద్

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఇల్లందు ఏరియా వారి ఆధ్వర్యంలో 2022–23 వ సంవత్సరానికి గాను కేటాయించిన స్పోర్ట్స్ డ్రెస్ మేటిరియల్ ను ఆదివారం నాడు ముఖ్య అతిథిగా విచ్చేసిన జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ పంపిణి చేశారు. ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ క్రీడాకారులందరూ క్రీడలలో పాల్గొని తమయొక్క ఆరోగ్యాన్ని కాపాడుకొవాలని, అదేవిధంగా ఉత్పత్తిలో కూడా టీం స్పిరిట్ తో పనిచేయాలని, కోల్ ఇండియా లో ప్రతిభ కనపరిచిన ఇల్లందు ఏరియా క్రీడాకారులను అభినందించారు. 2022–23 వ సంవత్సర%శీ% క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులకు జి.యం చేతులమీదుగా డ్రెస్ మేటిరియల్ పంపిణి చేసారు. అదేవిధంగా ప్రతిఒక్క క్రీడాకారులు స్పోర్ట్స్ డ్రెస్ మేటిరియల్ సకాలంలో అందుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జిఎం మల్లారపు మల్లయ్య, ఏ.జి.ఎం(ఐ.ఇ.డి)యం.గిరిధర్ రావు, డిజియం (పర్సనల్) జి.వి.మోహన్ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ధనుంజయరెడ్డి, సీనియర్ పర్సనల్అధికారి సాయి స్వరూప్, ఏరియా క్రీడా సమన్వయ కర్తలు డిల్లి శ్రీనివాస రావు,బాలాజీ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.




# భారతదేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దుటమే నరేంద్ర మోడీ లక్ష్యం

– 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా భారతదేశం
– మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి




కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – భారతదేశాన్ని విశ్వ గురువుగా కీర్తించడమే నరేంద్ర మోడీ లక్ష్యం అని మాజీ ఎమ్మెల్సీ బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సూపర్‌బజార్‌లో ఏర్పాటు చేసిన వికసిత భారత సంకల్పయాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని ప్రథమ స్థానంలో నిలపటమే ప్రధాని నరేంద్రమోడీ లక్ష్యమని, ఆ దిశగా గత పదేళ్ళుగా కృషి చేస్తున్నారన్నారు. అభివృద్ధిలో 11వ స్థానంలో ఉన్న దేశాన్ని నేడు 5వ స్థానంలోకి తీసుకొచ్చారన్నారు. 2047 నాటికి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేందుకు ఒక్కరోజు కూడా సెలవు లేకుండా రోజుకు 18 గంటలు కష్టపడి పనిచేస్తున్నారని అన్నారు. ప్రతి పేదవానికి అభివృద్ధి లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఇందులో భాగంగా జీరో బ్యాంక్ ఖాతాలు ,సుకన్య సమృద్ధి యోజన పథకాలు, ప్రధానమంత్రి భీమా యోజన, ప్రధానమంత్రి ఉజ్వలయోజన, స్టాండ్‌ఆఫ్ ఇండియా, స్వచ్ఛభారత్, ఆయుష్మాన్‌భారత్ వంటి అనేక పథకాలు దేశవ్యాప్తంగా అమలవుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేర్చేందుకే వికసిత భారత సంకల్పయాత్ర ముఖ్య ఉద్దేశమని, అర్హత ఉండి లబ్ధిదారులు కాలేనివారికి వెంటనే పథకాలను మంజూరయ్యే విధంగా ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతుందని తెలిపారు. కోవిడ్ వ్యాక్సిన్ అందజేసారని, ఆ రోజు నుండి నేటి వరకు ఉచితంగా పేదలకు 5 కేజీల బియ్యంని ప్రతినెల అందజేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కేవీ.రంగాకిరణ్, లీడ్ బ్యాంక్ మేనేజర్,వివిధ బ్యాంకుల అధికారులు, వైద్యసిబ్బంది జల్లారపు శ్రీనివాస్, నరేంద్రబాబు, చింతలచెర్వు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామ రథయాత్ర.



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –పాల్వంచ మొత్తం ఒక్కసారిగా జై శ్రీ రామ్ మయం అయిపోయింది.ఎటూ చూసిన కాషాయ వస్త్రాలు జండాలు జనం గవర్నమెంటు అధికారులు సైతం ఒక్కటైన సంఘటన ఈ అయోధ్య రామయ్య మదిరం కారణం చేత వర్గపోరు లెకుండా ప్రతీ ఒక్కరూ ఒకే దిశగా అడుగులు ముందుకు వేయడం చాలా చాలా సంతోషకరము.ఆదివారం మధ్యాహ్నం గం 1 ల నుండి అత్యంత ఘనంగా జరిగే శ్రీరామసేన సేవా వాహిని పాదయాత్రలో పాల్గొనే భక్తుల కొరకు సుమారు 1000 మందికి పులిహొర పొట్లాలను అందజేస్తామని చారుగుండ్ల రమేష్, నల్ల సురేష్ రెడ్డి, సందుపట్ల శ్రీనివాస్ రెడ్డి కమిటీ వారికి తెలిపినారు. దానిలో భాగంగా అత్యంత భక్తి శ్రద్ధలతో తయారు చేయించిన పులిహొర పొట్లాలను ప్యాకింగ్ చేయించి కమిటీ వారికీ రమేష్ వారి మిత్ర బృందం అందజేశారు . తదుపరి రమేష్ అన్న సారథ్యంలో పాల్వంచ లో జరిగిన రామ రథ యాత్రలో పాల్గొనటం జరిగినది.ఈ కార్యక్రమంలో టిఆర్‌వికేఎస్ రాష్ట్ర నాయకులు, జెన్ కో నాయకులు , రీజనల్ నాయకులు ,బ్రాంచ్ నాయకులు ఆర్టిషియన్ నాయకులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో వీఆర్ఏ చీమల మహేష్ మృతి

– నివాళులర్పించిన మడత వెంకట్ గౌడ్



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – స్థానిక కోర్టు ఏరియా 24వ వార్డు నివాసి, తాసిల్దార్ కార్యాలయంలో విఆర్‌ఏగా విధులు నిర్వహిస్తున్న చీమల మహేష్ కొద్ది రోజుల క్రితం నుండి అనారోగ్యంతో గత రాత్రి మృతి చెందారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ రమేష్ మొదలయ్యాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వెంకట్ గౌడ్‌తో పాటు పట్టణ 15 వ వార్డు కౌన్సిలర్ చీమల సుజాత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చనిగరపు శృతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొక్కు సత్యంకు నివాళులర్పించిన న్యూడెమోక్రసీ.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కొక్కు సారంగపాణి తండ్రి కొక్కు సత్యం శనివారం సాయంత్రం గుండెపోటుతో బయ్యారం మండలం పెత్తాళ్లగడ్డలో మరణించారు. ఆదివారం కొక్కు సత్యం పార్థీవదేహానికి న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరు మధు పూలమాలవేసి ఘనంగా విగ్రహం నివాళులర్పించారు. అనంతరం సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ మహబూబాద్ జిల్లా కమిటీ నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో మధు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి, మహ–బాద్ జిల్లా నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, ఎం.యాకన్న, గౌని నాగేశ్వరరావు, తోడేటి నాగేశ్వరరావు, జి.సక్రు, హెచ్.లింగ్య, నాయకులు బొగ్గారపు సంగన్న, వెంకన్న, రామిశెట్టి నరసింహారావు, మోహన్ రావు, న్యూ డెమోక్రసీ చంద్రన్న వర్గం నాయకులు గౌని ఐలయ్య, మోకాళ్ళ మురలీకృష్ణ, జడ సీతారామయ్య, తిరుమలేశు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

